VISALAANDHRA VIJAYAWADA Phone No 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టరు నెం 193

అచ్చులో
కేరళ వారోత్సవంకొరకు ప్రత్యేక కరపత్రం
"కేరళలో నేటి పరిణామాలు"
నెం: 12 న పైజీ
* ఏజంట్లు తమ ఆర్డర్లను వెంటనే పంపండి
* వివిధ పార్టీ కమిటీలు కరపత్రాలకు ఆర్డర్లు పంపండి
విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ

700283

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ • మే 29 1959 • శుక్రవారం [సంచిక 49

11th Colossal Week!
LAST DAYS
విజయవాడ - శ్రీ లీలామహల్‌లో
సినిలైట్ పిక్చర్స్
దిటెన్ కమాండ్‌మెంట్స్
THE TEN COMMANDMENTS
రోజూ 2 ఆటలు * మా॥ 8 రాత్రి 9 గం॥
31వ తేదీ ఉదయం 9 గంటలకు ఆట కలదు
మిత్ర, కుటుంబ సమేతముగా నేడే చూడండి

కేరళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాల చట్టవిరుద్ధచర్యలు

ప్రజాస్వామ్యవాదులంతా నిరసించాలని శ్రీ మాకినేని బసవపున్నయ్యగారి విజ్ఞప్తి

ఉత్తమ సాధనాలను ప్రబోధించే నెహ్రూ ఇష్టి చర్యల్ని బలపర్చడం సబబా అని ప్రశ్న

(విశాలాంధ్ర విలేఖరి)

పెనుమంట్ర, మే 26

"న్యాయాలు మాత్రమేగాక, సాధనాలుకూడా అత్యుత్తమంగా ఉండాలని తరచు ప్రసంగించే ప్రధాని నెహ్రూ, చట్టబద్ధంగా పరిపాలిస్తున్న కేరళ ప్రభుత్వాన్ని చట్టవిరుద్ధ చర్యలద్వారా పడగొట్టాలని యత్నిస్తూన్న కేరళ ప్రతిపక్షాలను ఎందుకు ఖండించరు? పైపెచ్చు వారిని పరోక్షంగా ఎందుకు ప్రోత్సహిస్తున్నారు" అని భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు నేడిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రశ్నించారు

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభ సందర్భంలో ఈ బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది సభకు రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ గుంటూరు బాపనయ్యగారు అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ మదుసెట్టి గోవిందయ్య, అఖిల భారత కైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పడమటి ప్రసాదరావు, పార్లమెంటు సభ్యులు శ్రీ ఉద్దరాజు రామం, ఆంధ్ర శాసనసభ్యులు శ్రీ గంటి అప్పారావుగార్లు వేదికపై ఆసీనులయ్యారు

సభకుముందు మహాసభ ప్రతినిధులతోనూ, చుట్టుపట్ల గ్రామాలనుండి వచ్చిన ప్రజలతోనూ ఈ కేసిరెడ్డి జరిగింది.

శ్రీ బాపనయ్య ఉపన్యాసం

అధ్యక్షులూ శ్రీ గుంటూరు బాపనయ్యగారు మాట్లాడుతూ "గత 24 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జరిపిన కృషిని సింహావలోకనం చేశారు

"కాంగ్రెస్ పాలనలో అధికధరలు, నిరుద్యోగం, ఇండస్ట్రియల్ కారణ తక్కువ జీతాలు మున్నగునవాటితో వ్యవసాయ కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారని, తమసమస్యాపరిష్కారానికి కాంగ్రెసు ప్రభుత్వం అమలు జరిపిన కార్యక్రమం శూన్యమని అన్నారు "రాజ్యాంగ చట్టంలో ఏమి చెప్పినా, దేశంలో మాత్రం మానవుడు మానవుడుగా బ్రతికే పరిస్థితులు లేకుండా పోతున్నాయి భూమి సమస్య, పరిష్కరించకుండా ఆశేష గ్రామీణ పేదప్రజలకు ప్రాథమిక స్వత్వాలుగాని, ప్రజాస్వామ్యంగాని ఆదరణలో లభించటం లేదు" అన్నారు

"వ్యవసాయకార్మికోద్యమం రైతాంగానికి వ్యతిరేకంగా జేవదీయబడిన ఉద్యమం కాదని, కష్టించి పనిచేసే రైతాంగంలో చేయిచేయి కలిపి భూస్వామ్య దోపిడీ వ్యవస్థకు అంతం కలిగించడమే ఈ ఉద్యమ లక్ష్యమని శ్రీ బాపనయ్యగారు వివరించారు

(మిగతా 6 వ పేజీలో)

పంజాబులో కేరళ వారోత్సవం

జరపవలసిందిగా రాష్ట్రీ కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

జలంధర్, మే 27

కేరళ రాష్ట్రంలో స్వార్థపరశక్తులు విద్యాబిల్లునికి వ్యతిరేకంగా తలపెట్టిన ఆందోళనను ఖండిస్తూ రాష్ట్రవ్యాపితంగా కేరళ వారోత్సవం జరుపవలసిందిగా పార్టీ సభ్యులనూ, యూనిట్లనూ ఆదేశిస్తూ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం నేడొక తీర్మానం చేసింది జూలై ఆరవ తేదీ మొదలుకొని, పదవతేదవ తేదీవరకు ఈ వారోత్సవం జరపవలసిందిగా కోరింది

భారత - చైనామైత్రిని విచ్ఛిన్నం చేయడానికి, టిబెట్ ఘటనలను అవకాశంగా తీసుకొని కొందరు సాగిస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ కార్యవర్గం మరొక తీర్మానం చేసింది

ఢిల్లీలో సుయెజ్‌కాలువ విషయమై ఇటీవల జరిగిన "సద్ఘటనలను ఖండిస్తూ, ఆసక్తిగల శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరుతూ తీర్మానం చేసింది.

ఆంధ్రప్రదేశ్ ఉభయ శాసనసభల సంయుక్తసమావేశం

జూలై 24 న

హైదరాబాద్, మే 28

ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశం జూలై 24 న ప్రారంభమవుతుంది సమావేశంలో రాష్ట్రగవర్నర్ ప్రసంగిస్తారు

ఈ సమావేశం 15 రోజులపాటు జరుగుతుంది ఇందులో జిల్లా పరిషత్ బిల్లు, మున్సిపాలిటీల బిల్లు కూడా చర్చకు వస్తాయి

ఈ సమావేశంలోనే మద్రాసు-ఆంధ్ర సరిహద్దుల బిల్లు ప్రధాన చర్చనీయాంశంగా వుంటుంది ఈ విషయంపై ఆంధ్ర శాసనసభ జూలై 31 లోపే తన అభిప్రాయాన్ని తెలియజేయాల్సి వుంది అ తర్వాతనే ఈ విషయమై పార్లమెంటులో చర్చిస్తారు (వి వి)

రైల్వే పుస్తకాలల్లో వుంచదగిన పుస్తకాల జాబితాను తయారుచేయడానికి రైల్వేబోర్డు ఒక అడ్‌హాక్ కమిటీని నియమించింది

విజయవాడలో 'ఆంధ్రప్రభ' యంత్రాలు

నడపడానికి మునిసిపల్ కౌన్సిల్ ఇచ్చిన అనుమతిపై ఆంధ్ర హైకోర్టు స్టేఆర్డర్

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాద్, మే 28

విజయవాడలో 149½ హార్స్‌పవరుగల ఆంధ్రప్రభ యంత్రాలను నడపడానికి అనుమతి యిస్తూ విజయవాడ మునిసిపల్ కౌన్సిలు చేసిన తీర్మానం అమలు జరగకూడదని ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జగన్మోహన్ రెడ్డిగారు నేడు తాత్కాలిక "స్టే ఆర్డర్" జారీ చేశారు

విజయవాడలో "ఆంధ్రప్రభ" కోసం 149½ హార్స్‌పవర్ యంత్రాలు పనపకు అనుమతి యిస్తూ యీ నెల 22 వ తేదీన విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ చేసిన తీర్మానం చెల్లనేరదని కౌన్సిల్‌లోని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ శీరపు అప్పారావుగారు ఆంధ్ర హైకోర్టులో దరఖాస్తుపెట్టుకున్నారు. దానిపై హైకోర్టు న్యాయమూర్తి తక్షణం తాత్కాలిక స్టే ఆర్డర్ యిచ్చారు

హైకోర్టు స్టే ఆర్డర్‌ను విజయవాడలోని 'ఆంధ్రప్రభ' మేనేజరుకు తంతి ద్వారా కోర్టు రిజిస్ట్రారు నేడే అందజేశారు

నాల్గు తాత్కాలికాలుగా సమాధానం చెప్పకోవలసిందని ఆంధ్రప్రభ ప్రెస్ మేనేజరు శ్రీ ఆర్ కె సుబ్బయ్యకు మునిసిపల్ కమీషనరు, ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టరుగార్లకు నోటీసిచ్చారు

న్యాయవాది శ్రీ ఏ చాదరిగారు అప్పారావుగారి తరఫున వాదించారు

రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ యస్ వి రామస్వామికి తిరుచునాపల్లి మున్సిపాలిటీ మంత్రి వారంవారం పౌరసన్మానం జరిపింది

పెకింగ్-మాస్కో రైలు సర్వీసు

జూన్ 1 నుండి ప్రారంభం

టోకియో, మే 26

ఉలాన్ బాటర్ మీదుగా పెకింగ్ మాస్కోలమధ్య జూన్ 1 నుండి రైళ్ళు నడుపనున్నాయని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది ఉలాన్ బాటర్ మీదుగా రైలు ప్రయాణం చేయడం వల్ల పెకింగ్-మాస్కోల మధ్య ప్రయాణదూరం తగ్గిపోతుంది.

ప్రస్తుతం పెకింగ్-మాస్కోలమధ్య నడిచే రైళ్లు మంచూరియా మీదుగా వెళ్తున్నాయి కాని కొత్త రైలుసర్వీసు నడపడంవల్ల 1180 కిలోమీటర్లదూరం తగ్గిపోతుంది పైగా 9½ గంటలప్రయాణకాలం కలసివస్తుంది

నాగార్జున ప్రాజెక్టు వర్కర్ల తొలగింపు

విజయపురి

నాగార్జునసాగర్ ప్రాజెక్టు చలమర్తివద్ద కాల్వ విభాగంలో 35 మంది కార్మికులను 1 వ తేదీనుండి తొలగిస్తూ నోటీసు జారీచేయబడింది అదే విధంగా విద్యుత్ విభాగంలో 20 మందిని తొలగిస్తున్నట్లు ఆ నోటీసులలో పేర్కొన్నారు

కుడికాల్వలో 100 మంది స్త్రీలను 68వ డిస్ట్రిబ్యూటరీ నుండి తొలగించనున్నారని తెలుస్తోంది

మూతపడ్డ మిల్లు నిర్వహణకు ప్రభుత్వ చర్యలు

కేంద్ర ఉద్యోగ పరిశీలన కమిటీ సూచనలు

[illegible] లేకనో, యజమానులు 12 గంటల నడపలేకనో మూసివేస్తుంటే హెచ్చరించడానికి ప్రభుత్వం తీసుకోవాలని కేంద్ర ఉద్యోగ పరిశీలన కమిటీ నేడు సూచించింది

ఈ మిల్లులను అయిష్టాలు నడపాలా, లేదా సహకార సంస్థల ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వం కమిటీ సూచించింది

ఇలాంటి మూత [illegible] దానికై ప్రతి పరిశ్రమ విధిని ఏర్పాటు చేయాలని కూడా కమిటీ సూ[illegible]

కేరళలో విద్యా సంరక్షక కమిటీలు

పాఠశాలకొకటి చొప్పున ఏర్పర్చవలసిందిగా రాష్ట్రీకమ్యూనిస్టు సెక్రటేరియట్ ప్రకటన

తిరువనంతపురం, మే 27

రాష్ట్రంలో కుల, మత శక్తులు తలపెట్టిన పాఠశాలల మూసివేత ఆందోళనకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించేందుకు మే 31 వ తేదీనుండి ఒక వారోత్సవం జరుపవలసిందిగా కేరళరాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ నేడొక ప్రకటన జేసింది

ఆ వారంలో సభలు, ప్రదర్శనాలు జరపడమే కాకుండా, ఇంటింటికీ కూడా తిరిగి, ఈ పాఠశాలల మూసివేత ఆందోళన నిజస్వరూపాన్ని వివరించి చెప్పవలసిందిగా పార్టీ సభ్యులనూ, యూనిట్లనూ సెక్రటేరియట్ ఆదేశించింది

విద్యా సంరక్షక కమిటీలను ఏర్పరచవలసిందిగా కూడా ఈ ప్రకటనలో ఆదేశించింది. రాష్ట్రంలో ప్రస్తుతమున్న ప్రతిఒక్క పాఠశాలకూ ఒక కమిటీ చొప్పున ఈ విద్యాసంరక్షక కమిటీలను ఏర్పరచాలని కోరింది

మోసగాడికి 10 సంవత్సరాల కఠినశిక్ష

కరాచీ, మే 27

పైలాఖారి పేరుతో తిరుగుతూ, 2 లక్షల, 16 వేల రూపాయల బ్యాంకు డబ్బును దగా చేసి కాజేసినందుకుగాను రాబ్సన్ జాన్ అనేవానికి కరాచీ మిలిటరీ కోర్టువారు పదిసంవత్సరాలు కఠిన జైలు శిక్ష విధించారు

కోతులతో రాకెట్ ప్రయోగం

అమెరికావారిచే

కేప్ కాన్వరాల్

అమెరికావారు "జూపిటర్" అన్న రాకెట్ నేడు అంతరిక్షంలోకి వదిలారు. ఈ రాకెట్ లో సజీవులైన రెండు కోతుల్ని వుంచారు

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 28

విజయవాడలో నేడు ఉష్ణోగ్రత 108 డిగ్రీలు వుంది

విజయవాడ
శ్రీనివాస మహల్, శ్రీ రామా టాకీస్‌లో
ఒకేసారి మ్యాటినీతో విడుదల



వికారి నామ సంవత్సర
వైశాఖ బహుళ
సప్తమి ఉ 6-22
శతభిషం తె 4-56

విశాలాంధ్ర

శుక్రవారం 29-5-1959

వ్యవసాయ కార్మికోద్యమం

సోషలిజానికి నాంది సాంఘిక న్యాయం. ప్రజాస్వామ్యానికి గీటురాయి దోపిడీవర్గాలబ్రతిడి పెత్తనమూ పోవడం మన గ్రామాల్లో నూరింట 43 నుండి 53 మంది వరకు సెంటుభూమిలేని వ్యవసాయ కార్మికులున్నారు సమాజపరంగా ఆర్థికంగా నిలబడ గలిగిన [illegible] శాతం వారికి కలగనిదే [illegible] విలువతక్కువ [illegible] గ్రామీణ జనసంఖ్యలో [illegible] సగం మందిగా వున్న [illegible] వ్యవసాయ కార్మికులకు చట్ట [illegible] దాదాపు ఏ రక్షణనూ [illegible] కలిగించలేక పోయారు ఎండవానల నుండి [illegible] జీవనానికు నేందు కవసరమైన [illegible] వారికి కొరత, దాదాపు [illegible] సంవత్సరానికి ఆరు మాసాలకు [illegible] వారికి పని లేదు [illegible] సగటున సంపాదించిన [illegible] తో కుటుంబానికి [illegible] రెండు పూటల బియ్యం [illegible] లభ్యంకావు. తిండికే [illegible] ఆదాయంతో [illegible] విద్య, విజ్ఞానాల విషయం తల [illegible] ఎసేలేదు ఆరోగ్యం [illegible] పైవిధంగా వ్యవ [illegible] అనేక జీవితాల [illegible] నోచుకోకపోగా [illegible] అవసరమైన [illegible] కొనుక్కోగల [illegible] వ్యవసాయ కార్మికుల్లో [illegible] మూలమాదిగలు [illegible] దక్షిణాఫ్రికాలో [illegible] ఏకోన్ముఖ [illegible] పస్తున్నాం. అమెరికా [illegible] నీగ్రోలకు జరుగుతున్న [illegible] మూలను ఏకగ్రీవంగా [illegible]. కాని ఏ చట్టం [illegible] మన వ్యవ [illegible] కుల్లో ఎక్కువభాగం [illegible] గా వూరి వెలుపల [illegible] నివసిస్తు [illegible] సామీక [illegible] జనసేవ అనీ, [illegible] పెద్దపెద్ద [illegible] గాని యీ నిరు [illegible] శాళ్ళపై రాము [illegible] కాంగ్రెసు పాల [illegible] దేశ్ స్వరాజ్యం [illegible] ది దాదాపు ఏమీ [illegible] ఏ పనీ, అవసరమూ [illegible] మూడవ వంతు [illegible] గత్యంతరంలేక [illegible] పైనే ఆధారపడి [illegible] నాటా పెరుగు [illegible] కు వియగుడుగా [illegible] బియ్యం డిపోలను [illegible] సహితం కాంగ్రెసు [illegible] సిద్ధంగావడం లేదు [illegible] చేయడమే గాని [illegible] కరణలను అమలుజరప [illegible] అమల్లోకి వచ్చిన కొలు [illegible] చట్టం ఆచరణలో [illegible] రక్షణనూ [illegible] సామీక [illegible] దుకు [illegible] ప్రజలందరితో [illegible] క్యంగా వడం అవసరం

నాందిగా గరిష్ట పరిమితిని పెట్టి మిగులుభూమిని పేదలకు యిస్తామనే ఆశ ప్రణాళిక కలిగించింది కాగా ఏదో విధంగా భూమి ఒకరి చేతిలో వుంచకుండా పంపకమైతే గరిష్ట పరిమితిబిల్లు ఆశయం నెరవేరినట్లేనని కాంగ్రెసు మంత్రులు ప్రకటిస్తున్నారు

సహకారసేద్యాన్ని గురించి గొప్పగా ప్రచారం సాగిస్తున్న కాంగ్రెసుపాలకులు సహకార పద్ధతిపై లంక భూములను కౌలుకు చేస్తున్నవారినుండి మూడోవంతు భూమి లాక్కొని పేలం వేస్తున్నారు మిగతా భూమిపై కౌలు రేటు పెంచారు బంజరు భూముల పంపకానికి ఆంధ్రప్రాంతంలో రాజకీయ బాధితుల్ని అడ్డంపెట్టారు తెలంగాణాలో పదవ వంతు భూమి గ్రామ ఉమ్మడిఅవసరానికంటూ పేదల నుండి లాక్కుంటున్నారు.

ఇళ్ళస్థలాలను కేటాయించడంలో చట్టరీత్యా వున్న ఇబ్బందుల్ని తొలగించి కోరినవారికి త్వరగా స్థలాలను కేటాయిస్తామని 1954 నుంచీ కాంగ్రెసు మంత్రులు వాగ్దానాలు చేస్తున్నారు ఆ వాగ్దానాలు నేటికీ నీళ్ళమూటలుగా వున్నాయి

వ్యవసాయ కార్మికులకు, పాలేర్లకు కనీసకూలి నిర్ణయం అంటూ లేదు పనిగంటలకు హద్దూ లేదు ఒక్క సంవత్సరంలో వ్యవసాయకార్మికులకు కనీసకూలి రేటునునిర్ణయించాలని 1948లో కేంద్రంరాష్ట్రాలనుఆదేశించింది అప్పటినుండి ఇప్పటి వరకు ఆ గడువు పెరుగుతూనే వున్నది తెలంగాణాలో కల్లా [illegible] జిల్లాలోనూ, ఆంధ్రప్రాంతానికల్లా 14 మారుమూల గ్రామాల్లోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కనీస కూలి రేట్లను ప్రకటించింది నిజామాబాద్ జిల్లాలో యిప్పటున్న రేట్లకంటె ప్రభుత్వం ప్రకటించిన రేటు తక్కువ పోతే ఆ 14 గ్రామాల్లో యీ రేట్లు అమల్లో వున్నాయోలేవో అజా పజాలేదు కాగా కనీస వేతన నిర్ణయాల కమిటీని ఒకచాన్సు ఆంధ్ర ప్రభుత్వం నియమించింది కాని ఆ కమిటీలో పక్షపాత బుద్ధితో ప్రభుత్వం, ఇరవైయేళ్ళకు పైగా ఆంధ్రదేశంలో వ్యవసాయ కార్మికుల ఏకైక సంస్థగా పేరుమోగిన సంఘానికి ప్రాతినిధ్యం లేకుండా చేసింది

ఈ సమస్యలన్నింటినీ ఈనెల 24, 25 తేదీలలో పెరుమండ్రిలో జరిగిన 4 వ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభ చర్చించి వ్యవసాయ కార్మికుల న్యాయమైన హక్కులను వెల్లడించింది వ్యవసాయ కార్మికోద్యమాభివృద్ధికి నిర్ణయాలు తీసుకుంది

సోషలిజం కావాలనీ, సామీక ధర్మం వర్ధిల్లాలనీ కోరుకునే ప్రజాసేవకులందరికీ వ్యవసాయ కార్మిక సమస్య ఒక సవాల్ అసంఖ్యాకంగా వున్న వ్యవసాయ కార్మికుల్ని కోస్తాజిల్లాల్లోనే కాక రాయలసీమ, తెలంగాణాల్లో కూడా సమీకరించడానికి ప్రజాసేవకులు పూనుకోవాలి వ్యవసాయ కార్మికులు తమసంఘ బలాన్ని పెంపొందించుకోవడంద్వారానే నిజంగా తమ కోర్కెల్ని సాధించగలరు ఇందుకు బస్తీ కార్మికులతో చేతులు కలపడం ఎల్లెవట్టు [illegible] ప్రజలందరితో ఐక్యంగా వడం అవసరం

ఆంధ్రలో తరుగుప్రాంతాలకు ధాన్యం కేటాయింపు

కేంద్రం అంగీకరించిందని శ్రీసంజీవరెడ్డి ప్రకటన

(విశాలాంధ్ర విశేషం)

హైద్రాబాద్, మే 28

రాష్ట్రంలోని తరుగుప్రాంతాల అవసరాల్ని అనుకొనేందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వానికి లక్షటన్నులమేరకు ధాన్యాన్ని సమకూర్చిపెట్టనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు తెలిపారు

తరుగుప్రాంతాల అవసరాల్ని తీర్చడానికి లక్షటన్నుల ధాన్యాన్ని ప్రొక్యూర్ చేయాలనిరాష్ట్రప్రభుత్వం కోరిందన్నారు ఇందుకు కేంద్రప్రభుత్వం అంగీకరించిందని ఆయనఅన్నారు ఈ సహాయాన్ని కేంద్రం అందించగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో కనీసం పుంటుంది ఆహార ధాన్యాల కొరత వున్నకొలదీ రాష్ట్రప్రభుత్వానికి ఈ నెలల్లో యిబ్బందిగా వుంటుందన్నారు

ఆహార ధాన్యాల్ని సంపాదించే యడానికి హైద్రాబాద్ నగరంలో సహకార సంఘాలను నెలకొల్పుతామన్నారు ప్రతి వార్డులోని అనధికార సభ్యులకు సహకార సంఘాల్ని స్థాపించడానికి శాసనసభ ప్రోత్సాహిస్తుంతా ప్రభుత్వమే యిస్తుందన్నారు సర్గా వ్యవహరించేవిషయంలో వర్తకులు కూడ సహకార సంఘాల ఏర్పాటుకు ప్రయత్నించుకోవచ్చు వన్నారు

ఎన్. జి. వోల పట్ల ప్రభుత్వ వైఖరి

ముఖ్యమంత్రి బెదరింపు

హైద్రాబాద్, మే 28

ఎన్ జి వోలు తిరిగి సాగిస్తున్న ఆందోళనను గూర్చి విలేఖరులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి దృష్టికి తీసుకురాగా, ప్రభుత్వం యిటీమీదట కాస్త గట్టిగా వుండాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

"ఈ ఆందోళన కాకు విచారకరం ఈ ఎన్ జి వోలు ప్రతిపోటాపోటీ ప్రసంగాలుచూస్తే, ఎన్ జి వో లలో అధికసంఖ్యాకులుకాటినిఅంగీకరించరనుకుంటాను అటువంటి ప్రసంగాలు రాష్ట్రానికి, దేశానికి విఘాతం తెచ్చిపెడతా"యని ముఖ్యమంత్రి అన్నారు (వి వి)

భూకమతాలబిల్లుపై చర్చ

పచ్చే సమావేశంలో రాదని ఆంధ్రముఖ్యమంత్రి ప్రకటన

హైద్రాబాద్, మే 28

పచ్చే శాసనసభా సమావేశంలో భూకమతాల బిల్లు చర్చకు రాదని ముఖ్యమంత్రి నేదిరెడ్డి పత్రికలవారికి తెలియజేశారు వస్తే సవరణలు సమావేశంలో రావచ్చునని ఆయన చెప్పారు

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెండింటికీ ఒకే పరిమితి వుండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారు, ప్రస్తుతం తెలంగాణాలో వున్న పరిమితిని మార్చరాదంటూ కొంతమంది తెలంగాణాపార్లమెంటుసభ్యులు కాంగ్రెసు అధిష్టానవర్గానికి తెలుపుకున్నారని, ఇది కాంగ్రెసుపార్టీ చర్చించాల్సిన కొత్త సమస్య అని ఆయన అన్నారు

సెలక్టుకమిటీ ఇందుకు సంబంధించిన పార్టీలన్నింటినీ ఎలిచి బిల్లుపై తమ అభిప్రాయాలను తెలుపమని కోరవచ్చని కూడా ముఖ్యమంత్రి చెప్పారు (వి వి)

దలైలామా సింహళం ప్రయాణం సింహళ ప్రభుత్వ ఖండన

కొలంబో, మే 27

ముసూరీలో తిష్టవేసి వున్న దలైలామాను సింహళం సందర్శించవలసిందిగా న్యూఢిల్లీలోని సింహళ హైకమిషనర్ రిచర్డ్ ఆలువిహారీ ఆహ్వానించినట్లు పత్రికల్లో పడిన వార్తలు అబద్ధమని సింహళ ప్రభుత్వం నేడు ఖండించింది

దేశంలోకల్లా మొదట ప్రారంభమైన ఆంధ్రదేశ వ్యవసాయ కార్మికోద్యమం యింకా అభివృద్ధిచెంది వ్యవసాయకార్మికుల [illegible] నే లక్షణ కోర్కెల్ని [illegible] తీర్చుతున్నాం

ఆంధ్ర రాజధాని అభివృద్ధికి రు. 11 కోట్లతో పథకం

హైద్రాబాద్, మే 27

ఆంధ్రప్రదేశ్ రాజధానిఅభివృద్ధికై రు. 11 కోట్లతో హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఒక పథకాన్ని తయారు చేసింది

తక్కువ ఆదాయాలు వస్తున్నవారికి గృహవసతి, నగర పారిశుధ్యం, సంక్షేమ కేంద్రాల ఏర్పాటు, ప్రసూతి గృహాలు, లైబ్రరీలు, పాఠశాలనిర్మాణం అనుష్ఠానాలు, జలక్రీడా కేంద్రాల నిర్మాణం మున్నగునవి ఈ పథకంలోని ప్రధానాంశాలు

పంచదార పంపకం

మిల్లుల నుండి సరాసరి వర్తకులకు కేటాయించాలని ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 27

మిల్లులలో ఉత్పత్తికాబడే పంచదారనంతటినీ సరాసరి వర్తకులకు కేటాయించేందుకుగాను వారుకు స్వాధీనపరచేయాలన్న మిల్లుయజమానులను కోరుతూ భారతప్రభుత్వం నిశ్చయించింది.

ఇప్పటికరకు పంచదార పంపకం విషయంలో కాను అనుసరించుకున్న విధానాలను సమీక్ష చేసుకొన్న తరువాతనే భారత ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది

యేడాదిలో ఉత్పత్తి అయ్యే పంచదారలో నూటికి పాతికశాతంలను మాత్రమే సరాసరి వర్తకులకు కేటాయించడానికి యిప్పటికరకూ భారత ప్రభుత్వానికి అధికారం వుంది.

రూర్కెలాలో 144 వ సెక్షన్

రూర్కెలా, మే 28

ఈ సంవత్సరం మార్చినెల 19 వ తేదీనుండి, రూర్కెలా ఉక్కుకర్మాగారంలో పనిచేస్తున్న 472 మంది పాంతేతర పనివారు సమ్మెచేస్తున్నారు కత కొలదిరోజులలోను సమ్మెదార్లిలో 24 గురిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు ఉక్కు పట్టణ ప్రాంతమంతటా 144 వ సెక్షన్ విధించారు

పరిస్థితి నూతన స్కేళ్లను అమలు జరుపవలసిందిగా సమ్మెదారులు కోరుతుంటున్నారు

రోడ్ రవాణా పని వారి సమ్మె బ్యాలెట్

విజయవాడ, బందరు డిపోలలో

విజయవాడ, మే 27

విజయవాడ డిపోలో పనిచేస్తున్న రోడ్ రవాణా సిబ్బంది "ఒక రోజు సమ్మెకు" బ్యాలెట్ తీసుకొన్నారు ఐ ఎన్ టి యు సి వారు, సిటీబస్ వర్కర్సు యూనియన్ నాయకులు కొంతమందీ సమ్మెకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు అయినా కార్మికులు అత్యుత్సాహంతో సమ్మె బ్యాలెట్‌లో పాల్గొన్నారు కేంద్ర సంఘం తరపున శ్రీయుతులు వై విరావు, మంకయ్యగార్లు సమ్మె బ్యాలెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు

25 వ తేదీన బందరు డిపోలో పని చేస్తున్న కార్మికులు కూడా సమ్మె బ్యాలెట్ తీసుకొన్నారు

"ఇజ్వెస్తియా" పత్రిక కొత్త సంపాదకుడు

మాస్కో, మే 26

సోవియటు ప్రభుత్వ అధికారపత్రికయైన "ఇజ్వెస్తియా"కు నేడు ఎఫ్ అర్జుబే నూతన సంపాదకుడుగా నియమించబడ్డారు

రిజర్వుబ్యాంకు ఉద్యోగుల ప్రదర్శనలు

బొంబాయిలో బ్యాంకు భవనం ఎదుట

బొంబాయి, మే 27

వందలాది రిజర్వుబ్యాంకు ఉద్యోగులు నేడు దక్షిణ బొంబాయిలోని బ్యాంకు భవనంఎదుట ప్రదర్శనలు జరిపారు ఉద్యోగులకు రిక్రూట్ చేసుకొనే విషయంలోనూ, ప్రమోషన్, ట్రాన్స్‌ఫర్లు మొదలుగాగల విషయాల్లో అనుసరించుతున్న విధానాన్ని గురించి దర్యాప్తు జరిపించాలని కోరుతూ వారు నినాదాల నిచ్చారు

ఈ ప్రదర్శనలకు నాయకత్వం వహించుతున్న రిజర్వు బ్యాంకు ఉద్యోగుల సంఘంవారు ఒక పత్రికా ప్రకటన చేస్తూ ప్రమోషన్ల విషయాలలో అధికారుల నిరంకుశమైన వైఖరిని అవలంబించుతున్నారని విమర్శించారు సీనియర్ ఉద్యోగులు అర్హతలకు లోనిపుచ్చి తక్కువస్థాయి వారిని వైస్థానాలకు ప్రమోట్ చేస్తున్నారని ఆరోపించారు

ఉగాండాలో కొత్తపార్టీ స్థాపన

కంపాలా, మే 27

కత అయిదు రోజులక్రిందట ఉగాండా ప్రభుత్వం నిషేధించిన రెండు రాజకీయ ఉద్యమాలకు సాయకత్వం వహించిన ఎకిడాడి ములీరా, "ఉగాండా ఫ్రీడం కన్వెన్షన్" అనే మరో సంస్థను స్థాపించారని టేటిలాత్రి విల్లడించారు

భారత పార్లమెంటరీ వర్గం

వచ్చే నెలలో తూర్పు యూరప్ దేశాల పర్యటన

న్యూఢిల్లీ, మే 27

భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గ మొకటి త్వరలోనే పోలండ్, జర్మనీ, పశ్చిమ జర్మనీ, రుమేనియా, యుగోస్లావియా, బల్గేరియా మొదలుగాగల తూర్పుయూరప్ దేశాలను సందర్శించనున్నది

ఈ ప్రతినిధివర్గానికి తూర్పు జర్మనీ నుండి ఆహ్వానం వచ్చింది అయితే ఆ దేశానికి ప్రతినిధివర్గం వెళుతుందో లేదో యింకా తెలియదు

ప్రతినిధివర్గానికి లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నాయకత్వం వహిస్తారు

ప్రతినిధివర్గంలో ఈ క్రింది సభ్యులుంటారని తెలుస్తోంది

లోక్‌సభ నుండి సి డి పాండే, యమ్ తిరుమలరావు, శ్రీమతి ఇలా పాల్ చౌధరి, రాజేశ్వరపటేల్, యస్ డి గోయ్

రాజ్యసభనుండి శ్రీమతి పుష్పలతాదాస్, డాక్టర్ జడ్ ఎ అహమ్మద్, అల్లూరి సత్యనారాయణరాజు

వచ్చేనెలలో ప్రతినిధివర్గం బయలుదేరి వెళుతుంది (ఐ పి ఎ)

ఠక్కర్ బాపాహాస్టలు

జూన్ 6 లోగా దరఖాస్తులు చేరాలి

కల్యాణదుర్గం, మే 26

వెనుకబడిన జాతుల విద్యార్థుల 4, 5 తరగతులుండి 6 వ ఫారం వరకు చదువు విద్యార్థులకు ఠక్కర్ బాపా హాస్టలులో ఉచిత భోజనవసతి కల్పించబడుతుంది దరఖాస్తులు జూన్ 6 వ తేదీలోగా ఈక్రింది అడ్రసుకు చేరాలి "ఠక్కర్ బాపా హాస్టలు, కల్యాణదుర్గం, అనంతపురం జిల్లా"

డల్లెస్ అంత్యక్రియలు

ఐక్ శ్రద్ధాంజలి

వాషింగ్టన్, మే 27

అమెరికా అధ్యక్షుడు ఐసన్‌హోవర్, మాజీ విదేశాంగ మంత్రి డల్లెస్ అంత్యక్రియల సందర్భంలో ఆయనకు తుదిసారిగా తమ శ్రద్ధాంజలి సమర్పించుకున్నారు

డల్లెస్ అంత్యక్రియలు వాషింగ్టన్ నేషనల్ కాథెడ్రల్‌వద్ద జరిగాయి ఐసన్‌హోవర్‌తో పాటు అంత్యక్రియలలో పాల్గొన్న వారిలో 8 వేలమంది రాజ్యాంగ వ్యవహర్తలు, దౌత్య ప్రతినిధులు, అమెరికాలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు వున్నారు

కేరళ విద్యాచట్టం జూన్ 1 నుండి అమలు

తిరువనంతపురం, మే 28

కేరళ విద్యాచట్టంలోని అనేక అంశాలను ఈ సంవత్సరం జూన్ 1 వ తేదీనుండి శాస్త్రీయంగా అమలులోనికి తీసుకువస్తూ కేరళ ప్రభుత్వం నేడొక ప్రకటన జారీచేసింది

ఈ అంశాలలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన, ఇటీవల పెద్దగాలి దుమారానికి లోనైన 11 వ సెక్షను కూడ వుంది ఈ సెక్షను కూడ జూన్ 1 నుండి అమలులోకి వస్తుంది

ఎయిడెడ్ పాఠశాలలో పాధ్యాయుల సర్వీసు పరిస్థితులు, నిర్బంధ ప్రాథమిక విద్యాపరిస్థితులకు సంబంధించిన చట్టంలోని అంశాలు మాత్రం ప్రస్తుతం అమలులోకి రావు

రాష్ట్ర శాసనసభ సవరించిన రూపంలో కేరళవిద్యాచట్టం 1959 జూన్ 1 నుండి అమలులోకి వస్తుందని ప్రభుత్వం మరోప్రకటనలో తెలియజేసింది

విద్యాచట్టంలోని వివిధ అంశాలను వివిధ తేదీలలో అమలులోకి తెచ్చే అధికారాన్ని కేరళవిద్యాచట్టం రాష్ట్రప్రభుత్వానికిస్తోంది

ఏ అంశాలను గూర్చి ప్రకటన వెలువడలేదో అట్టి అంశాలకు చెందిన నిబంధనలను రాష్ట్రప్రభుత్వం రూపొందిస్తోందని, ఈ నిబంధనలు తయారవగానే చట్టంలోని క్లాజులు, నిబంధనలూ అన్నీ అమలులోకి వస్తాయని విద్యామంత్రి శ్రీ ముండస్సేరిపత్రికలవారితో చెప్పారు ఎయిడెడ్ పాఠశాలలోపాధ్యాయుల సర్వీసు భద్రతకు సంబంధించిన సెక్షన్ అనేక అర్థిక చిక్కులలో కూడుకున్నదని, దీన్ని జాగ్రత్తగా పరిశీలించి, వివరాలన్నింటిని తెయారు చేసుకోవాలని మంత్రి చెప్పారు ఇందుచేతనే ఈ సెక్షను గూర్చిన ప్రకటనలో ఇంత ఆలస్యం జరగడానికి కారణమున్నారు

భారత పార్లమెంటరీ బృందం

త్వరలో తూర్పు యూరప్ దేశాల పర్యటన

న్యూఢిల్లీ, మే 27

భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గ మొకటి త్వరలోనే పోలండ్, జర్మనీ, పశ్చిమజర్మనీ, రుమేనియా, యుగోస్లావియా, బల్గేరియా మొదలుగాగల తూర్పుయూరప్ దేశాలను సందర్శించనున్నది

ఈ ప్రతినిధివర్గానికి తూర్పు జర్మనీ నుండి ఆహ్వానం వచ్చింది అయితే ఆ దేశానికి ప్రతినిధివర్గం వెళుతుందో లేదో యింకా తెలియదు

ప్రతినిధివర్గానికి లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నాయకత్వం వహిస్తారు

ప్రతినిధివర్గంలో ఈ క్రింది సభ్యులుంటారని తెలుస్తోంది

లోక్‌సభనుండి సి డి పాండే, యమ్ తిరుమలరావు, శ్రీమతి ఇలా పాల్ చౌధరి, రాజేశ్వరపటేల్, యస్ డి గోయ్

రాజ్యసభనుండి శ్రీమతి పుష్పలతాదాస్, డాక్టర్ జడ్ ఎ అహమ్మద్, అల్లూరి సత్యనారాయణరాజు

వచ్చేనెలలో ప్రతినిధివర్గం బయలుదేరి వెళుతుంది (ఐ పి ఎ)

వలంటరీ ఎయిడెడ్ పాఠశాలోపాధ్యాయుల నిరుద్యోగ సమస్య

హైద్రాబాద్, మే 27

ఇకమీదట తెలంగాణా ప్రాంతంలోని జిల్లా విద్యాధికారులు ఒక్కటైపుడు ప్రభుత్వ పాఠశాలల్లో ఇబ్బాపూర్వకంగావచ్చి చేరేఉపాధ్యాయుల్ని తీసుకుంటూనే, అవసరమయితే సీనియారిటీకి ప్రాధాన్యతనిచ్చి సీనియర్ ఉపాధ్యాయులని ప్రభుత్వ పాఠశాలల్లోకి చేర్చుకోవడానికి ప్రధమ ప్రాధాన్యతనిచ్చి ఫలితంగా ఈ ఉపాధ్యాయులకు పైకు - స్కేలు, కనుపుభత్యం పొందడానికి వీలుంటుంది అలాగే జూనియరు ఉపాధ్యాయుల్ని స్వచ్ఛంద పాఠశాలల్లోకి తీసుకోవాలి ఈ పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలలుగా మార్చివేస్తే ఉపాధ్యాయుల నిరుద్యోగానికి కారణం

1956-57, '57-'58 సంవత్సరాలలో ఉద్యోగాలనుండి ఉద్వాసన చెప్పబడ్డ దాదాపు 700 మంది వలంటరీ ఎయిడెడ్ పాఠశాలోపాధ్యాయులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాల్సి రావడంవల్ల ఈసమస్య ఉత్పన్నమైంది ఈ పాఠశాలలను ఏకోపాధ్యాయ ప్రభుత్వ పాఠశాలలుగా మార్చిన ఫలితమే పై ఉపాధ్యాయుల నిరుద్యోగానికి కారణం

వీరందరినీ తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవలసిందిగా ప్రభుత్వోపాధ్యాయ సంఘంవారు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖాధికారి (డి ఎ ఐ) ని కోరారు (వి వి)

ఏప్రిల్ నెలలో రాష్ట్రంలోని కార్మిక పరిస్థితి

హైద్రాబాద్, మే 27

ఆంధ్రప్రదేశ్‌లోని కార్మిక పరిస్థితుల్ని గూర్చి తప్పకుండా నెలవారీగా జరిపిన విచారణను బట్టి, ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో - మూడు పరిశ్రమల్లో లక్ష - రాష్ట్రమంతటా కార్మిక పరిస్థితి ప్రశాంతంగానే వుందని తెలుస్తోంది

ఈ సంవత్సరం మార్చినెలలో ఏడు సమ్మెలు జరిగాయి వీటిలో 3,260 మంది కార్మికులు పాల్గొన్నారు ఫలితంగా 13 వేల 211 పని రోజులు నష్టమైనాయి అంతకుముందు నెలలో అంటే ఫిబ్రవరినెలలో కూడా ఏడు సమ్మెలు జరిగితే వాటిలో పాల్గొన్న కార్మికుల సంఖ్య 849 మంది నష్టమైన పని రోజులు 5 689 (వి వి)

లోక్‌సభ సమావేశం

ఆగస్టు 3 వ తేదీనుండి ఆరువారాలపాటు

న్యూఢిల్లీ, మే 27

లోక్‌సభా సమావేశంఆగస్టుమాసపు తేదీ నుండి ప్రారంభమవుతుంది సమావేశం ఆరు వారాలవరకూ జరుగుతుందని తెలుస్తోంది

ఈ సమావేశంలో ప్రధానంగా 211 క్లాజులుగల కంపెనీల చట్టం సవరణ బిల్లును చర్చిస్తారు ఈ బిల్ ప్రస్తుతం సంయుక్త సెలెక్టు కమిటీ ముందున్నది

ముద్రా వ్యవహారంలో పాత్రికల అధికారులను గురించి దర్యాప్తు జరిపవలసిన కమిటీ నివేదికపైనా, యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ నివేదికపైనా కూడా ఈ సమావేశంలో చర్చకు వస్తుంది అలాగే రాజ్యభాషపై పార్లమెంటరీ కమిటీ నివేదిక కూడా చర్చకు వస్తుంది

సర్దార్ పణిక్కర్

రాజ్యసభ సభ్యత్వానికై యత్నం

న్యూఢిల్లీ, మే 26

పారిస్‌లో భారత రాయబారి పదవినుండి విరమించిన తరువాత సర్దార్ కె యమ్ పణిక్కర్ న్యూఢిల్లీ చేరుకొన్నారు.

ఆయన ప్రధాన మంత్రిని కలుసుకొని సంభాషణలు జరిపారు.

శ్రీ పణిక్కర్ భవిష్యత్తు కార్యక్రమం ఏమిటో యింకా స్పష్టం తెలియడం లేదు అయితే ఆయన రాజ్యసభలో సభ్యుడుగా వుండాలని భావించుతున్నట్లు తెలుస్తోంది ప్రస్తుతానికి ఆయన కొంతకాలం వరకూ ఉత్తర ప్రదేశ్‌లోని డెహ్రాడూన్‌లో విశ్రాంతి తీసుకొంటారు. (ఎ.పి ఏ)

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కేంద్ర కార్యాచరణ సంఘ సమావేశం

హైద్రాబాద్, మే 26

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వేతనసంఘ నివేదికలోని సిఫారసుల దృష్టిలో వుంచుకొని యూనియన్ కనిష్ట కోర్కెల సాధనకై జరుగుతున్న పోరాటంలో వచ్చిన కాజా పరిణామాల్ని గూర్చి చర్చించేందుకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయుల సంఘ ఆంధ్ర కార్యాచరణసంఘం జూన్ 1వ తేదీన దక్షిణ పూరాలలోని యూనియన్ కార్యాలయంలో సమావేశం కానున్నది (వి వి)

ఆంధ్రప్రదేశ్ హిందీ మహాసభ

విజయవాడలో మే 30 న

విజయవాడ, మే 28

28 వ ఆంధ్ర ప్రదేశ్ హిందీ మహాసభ యిక్కడ మే 30 వ తేదీన జరుగుతుంది సభకు లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహిస్తారు శ్రీ స్వామీ శ్రీ మానందతీర్థ సభను ప్రారంభిస్తారని దక్షిణ భారతహిందీ ప్రచారసభ సంయుక్త కార్యదర్శి, మహాసభ ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజారావు పాలిమ్మయ్యగారు ప్రకటించారు

మహాసభరోజున హిందీకవి సమ్మేళనంకూడ వుంటుంది

కౌలుబాకీల చెల్లింపుబిల్లు

కేరళ శాసనసభ ఆమోదం

తిరువనంతపురం, మే 27

కేరళ శాసనసభ నేడు అనేకమంది ప్రతిపక్షసభ్యులు ప్రభుత్వపెట్టిన సవరణ తీర్మానాల్ని నిరాకరించిన తరువాత వ్యవసాయ సంస్కరణల బిల్లులోని కౌలుదార్లు కౌలు బాకీల చెల్లింపుకు సంబంధించిన క్లాజును ఆమోదించింది

ఎ ఎస్ పి సభ్యుడొకరు ప్రతిపాదించిన సవరణ తీర్మానంపై డివిజన్ కోరగా, అది 6 58 ఓట్లతో వీగిపోయింది ఈ ఓటింగులో కాంగ్రెసు పార్టీ, స్వతంత్ర సభ్యులు పాల్గొనలేదు

నేడు శాసనసభ ఆమోదించిన పై క్లాజు ప్రకారం - 1957 ఏప్రిల్ 11 కాటికి, రెండువుంటలు పండే భూమి విదేశాలకు సక్కువశాతంలో కౌలుబాకీలు చెల్లించవలసి వస్తుంది

నిర్బంధ పొదుపు

అవసరమని శ్రీ దేశముఖ్ ప్రసంగం

న్యూఢిల్లీ, మే 26

భారత మాజీ ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ నేడు ఇచ్చట మాట్లాడుతూ, ఆదాయపు పన్ను చెల్లించని ఆసంఖ్యాక ప్రజానీకం చేసే ఖర్చుపై అదుపు విధించడం ద్వారా మూడవ ప్రణాళికకు వనరులు చేకూర్చాలని సలహా ఇచ్చారు

శ్రీ దేశముఖ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఇంకా ఈ క్రింది విషయాలు తెలియజేశారు

సంవత్సరాదాయం 3000 రూపాయలకు తక్కువగా ఉన్నవారి ఖర్చుపై నిర్బంధాలు విధించే రాజకీయ సాహసం యింకా కార్యపడటంలేదని అన్నారు ఇది జరగనే నిరుద్యోగాన్ని రూపుమాపి ఉపాధులను అవసరమైనంతగా కల్పించాలనే మన ప్రణాళిక ఆశయం నెరవేరదు

దేశంలో మాటికి ఒకరుగా ఉన్న పెట్టుబడిదారు లనుండి వచ్చే ఆదాయం రానియెడల కాని అది సరిపోదు అవసరమైన ఆదాయం మాటికి 99 మందిగా ఉన్న మిగతావర్గాలనుండే రాబట్టాలి ఇది చేసేందుకు రాజకీయ సాహసం అవసరం అది ఇంకరగలా శాస్త్రి అని శ్రీ దేశముఖ్ అన్నారు

పన్నులిక ఏమాత్రం ఎక్కువకలేనిదా అది ప్రజలు మోయలేని భారంగా తయారవుతుందనేవాదనను శ్రీ దేశముఖ్ అంగీకరించలేదు పరిస్థితులు ఎప్పుడూ ఒకేలాగ వుండవని, ఎన్నో మార్పులు వస్తున్నప్పుడు, పన్నుల భారానికి హద్దులు నిర్ణయించ వీలులేదనీ చెప్పారు

"ఆర్థిక పరిస్థితులదృష్ట్యా అది ఎంతో ఉపయోగమని, అవసరమని స్పష్టపడితే తప్పనేను బ్యాంకుల్ని జాతీయం చేసేందుకు వెనుకాడ్డి గాదు" అని ఆయన తెలియజేశారు.

ప్రభుత్వ యంత్రాన్ని అంతటినీ జాతీయపరచడానికి అధికారదూరంగున్న కర్తవ్యాల వైపు కేంద్రీకరించవలసిన అవసరమున్నదనీ శ్రీ దేశముఖ్ వక్కాణించారు

విజయవాడలో మంచినీటి సరఫరాకై ఏర్పాట్లు

నేడని కాలయంతా పంపులద్వారా యీ దినుల విధంగా నీటి సప్లయి చేయుటకు నేడు జరిగిన మునిసిపల్ కౌన్సిల్ అవసర సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు

ఉదయం 4 నుండి 7 వరకు మొత్తం పట్టణం 7 నుండి 9 వరకు, రైల్వేలైనుకు తూర్పుప్రాంతం 9 30 నుండి 12 గం వరకు రైల్వేలైను పడమట ప్రాంతం మధ్యాహ్నం 12నుండి 2 వరకు పున్నానందంపేట, దుర్గాపురం, రామానగరం, కొత్తూరు రోడ్డు 2 నుండి 4 గ వరకు రైల్వే - తూర్ప

రేడియో

శనివారము మే 30

విజయవాడ

ఉదయం 6-30 శుభోదయం 6 35 వాద్యసంగీతం 6-40 భక్తిరంజని 7-0 తెలుగు, 7-15 వీణ, 7-45 సంగీత శిక్షణ 8-0 ఆం వా, 8 15 హిందూ మధ్యాహ్నం 12-30 వనితావాణి, 1-0 కార్మికులకు; 1-30 లలిత సంగీతం 1-40 తెలుగు, 1-50 ఎ ఐ ఆర్ కిరాడ్డింగులు, 2-20 బొమ్మరిల్లు, సాయంత్రము 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు, 7-15 గ్రామస్థులకు, 7-30 నా మదులయా పర్యటనం- ఎ వి సుబ్బారెడ్డి ప్రసంగం 7-40 ఛ అల్లా సంగీత్, 8 15 భావతరంగాలు పహాడీ - నాటిక (హిందీ) రచన కర్ల రాజేశ్వరరావు 8 40 వీణ 9-15 హాస్యబల్లరి (హైదరాబాద్‌నుండి రిలే) 9 30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే), 11-0 సమాప్తి

హైద్రాబాద్ - వి

ఉదయం 6-30 సు ప్రభాత్ మధ్యాహ్నం 12-30 వనితావాణి 2-10 పరమోలిన్ నిలయ విద్యార్థులకు 2-20 పరమోలిన్, సాయంత్రము : 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు; 7-15 గ్రామస్థులకు 7-30 ప్రసంగం, 7-40 లలిత సంగీత్, 9-15 హాస్యబల్లరి దెబ్బకు దెబ్బ (నాటిక) రచన మునిమాణిక్యం నరసింహారావు, 9-30 ఢిల్లీనుండి రిలే 10-30 సమాప్తి

బజారు ధరలు

విజయవాడ, మే 28

[మధ్యాహ్నం గం 1 వరకు]

అంగారం ధరలు

కుప్పలు: పొట్లు	124 0 0
మూట	122 12 0
బస్తరు	80 0 0
గింజలు: 100 తులములు	196 0 0
తులము	2 0 0

ధాన్యం ధరలు

24 నెంబరు బస్తా	30 0 0
కంకరబస్తాలు	26 12 0
12 నెంబరు	26 0 0
అక్కలేళ్ళ	25 0 0
తనుము	26 0 0

బియ్యం ధరలు

24 నెంబరు బస్తా	69 0 0
కంకరబస్తాలు	63 8 0
12 నెంబరు	60 0 0
అక్కలేళ్ళ	60 8 0

అవరాల ధరలు

శనగలు 240 పౌ	59 0-0
కందులు	58 0 0
పల్లిపప్పులు	60 0 0
పచ్చిపెసలు 280	62 0 0
పచ్చిపెసలు (పొట్టు)	62 0 0
మినపగుళ్ళ రేకులు	45 0 0
,, (పంజాబ్)	39 0 0
ఉలవలు 26 కంచాలు 52/-	54 0 0
తొలకలు 38/-	42 0 0
ఆముదాలు	46 0 0

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంటర్‌మీడియట్ ఫలితాలు

తిరుపతి, మే 25

1959 మార్చి నెలలో జరిగిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంటర్ మీడియట్ పరీక్షల్లో ఈక్రింది నెంబర్లు గలవారు ఉత్తీర్ణులయ్యారు

ప్రథమశ్రేణి లేదు

ద్వితీయశ్రేణి 618 901 1091 1399 1404

పార్టు I

2 7 8 15 17 19 20 22 నుండి 24 30 నుండి 32 35 36 40 41 43 44 48 53 55 58 66 68 73 76 79 నుండి 81 83 94 97 100 01 08 నుండి 05 07 11 13 14 16 19 నుండి 23 25 నుండి 27 29 నుండి 32 34 36 37 39నుండి 41 289నుండి 90 92 96 303నుండి 05 09 11 13నుండి 15 21 23 24 నుండి 28 30 32 38 36 37 46 52 53 60 62 71 73 నుండి 77 79 91 96 99 92 98 99 403 06 నుండి 08 12 15 561 64 65 70 73 74 76 77 79 80 83 604 06 09 15 16 19 26 31 33 34 36 38 39 43 45 47 48 50 56 59 62 64 68 71 73 75 79 80 83 85 87 89 నుండి 91 94 99 701 09 నుండి 13 17 20 నుండి 22 25 28 నుండి 31 33 నుండి 36 38 40 42 41 నుండి 46 896 908 13 15 18 20 27 33 34 36 39 50 55 58 నుండి 60 62నుండి 66

1068 73 98 103 12 14 18 22 28 30 31 33 36 39 42 44 నుండి 46 48 51 65 66 73 74 75 90 92 నుండి 94 200 01 05 07 08 11 12 22 23 27 30 32 నుండి 34 36 41 46 50 51 53 నుండి 55 401 02 16 17 19 20 28 33 36 37 43 నుండి 45 48 50 52 నుండి 54 61 64 84 86 89 నుండి 91 95 98 500 03 నుండి 06 19 నుండి 13 17 19 24 27 660 62

పార్టు II

1 నుండి 6 8 10 నుండి 15 84 నుండి 91 142 43 288 90 92 93 95 నుండి 97 99 366 67 69 416 17 564 56 నుండి 604 06 నుండి 15 నుండి 18 20 నుండి 22 26 27 29 నుండి 31 702 03 05 నుండి 708 49 50 896 97 900 02 03 51 52 54 68

1061 62 64 67 77 79 82 నుండి 85 88 90 93 93 95 96 98 101 30 32 34 36 37 257 నుండి 60 402 03 12 14 నుండి 19 70 నుండి 76 80 81 529 నుండి 33 659 65

పార్టు III

7 17 19 24 36 39 40 44 58 68 69 72 83 88 144 48 50 నుండి 53 60 63 64 67 70 78 81 82 87 89 నుండి 91 95 97 200 07 17 21 23 28 29 32 33 38 42 44 45 47 48 59 61 62 71 72 83 నుండి 85 303 04 09 15 30 52 66 67 69 418 23 26 28 33 36 45 47 55 59 60 65 71 74 76 78 80 నుండి 83 86 నుండి 88 90 92 93 96 98 502 04 05 08 11 14 15 20 నుండి 23 29 37 39 50 53 61 65 87 88 93 94 96 600 నుండి 02 11 32 47 66 71 702 51 57 58 63 68 69 76 78 80 82 85 88 92 97 803 14 19 31 32 38 40 41 48 50 57 60 65 67 69 76 80 82 85 88 912 15 22 33 34 39 46 50 69 73 86 88 93

1000 నుండి 03 06 14 21 23 29 31 40 41 48 నుండి 50 53 58 68 73 109 12 18 33 41 46 48 51 53 58 69 73 75 76 261 67 68 71 73 76 77 81 89 నుండి 91 93 300 02 04 06 నుండి 08 10 12 నుండి 17 23 24 29 33 34 37 నుండి 40 48 నుండి 50 57 58 60 65 67 74 76 79 నుండి 83 89 401 23 43 45 56 58 70 73 76 79 534 35 37 40 44 46 49 53 56 58 62 69 71 నుండి 73 75 76 78 79 82 84 85 87 90 94 95 99 601 03 06 09 24 నుండి 27 31 37 38 40 50 53 56 60 63 68 70 73

ఈ క్రింది నెంబర్ల పరీక్షా ఫలితాలు నిలిపివేయబడినవి 21 146 149 318 435 440 541 668 991 1007 1072

మార్కుల వివరాలు జూన్ 1వ తేదీ తర్వాత విశ్వవిద్యాలయంనుండి పంపబడును

చౌక డిపోలు పెట్టి సరసమైన ధరలకు బియ్యం అమ్మించాలి

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభలో తీర్మానాలు నూతన కార్యవర్గం ఎన్నిక

పెనుమంట్ర, మే 27

ప్రతిగ్రామంలోనూ చౌడికపోలు ఏర్పాటు చేసి బియ్యం వగైరా ఆహారధాన్యాలను సరసమైనధరలకు అమ్మించాలనీ, పేదలకు భూమి పంపిణీ అయ్యేలా భూసంస్కరణలను అమలు పర్చాలనీ, బంజరు సాగుదార్లకు పట్టాలివ్వాలనీ కోరుతూ ఇక్కడ మూడు రోజులుగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభలో తీర్మానించారు వచ్చే సంవత్సరానికి కొత్త కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు.

ఆహారసమస్యపై చేసిన తీర్మానం ఇలావుంది

ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల్లో మిగులురాష్ట్రం. అయినా మూటికి 50 మందిగావున్న వ్యవసాయ కార్మికులు తిండిగింజలు కొనుక్కోలేక, కానక్కుండామన్నా దొరక్క ఆకేక యిక్కట్టులకు గురిచేయబడుతున్నారు

ఈ సంవత్సరం, మెట్టప్రాంతాలలో జొన్న, వేరుసెనగ మొదలైన పుష్కల పైకులు పూర్తిగా దెబ్బతిన్నవి

ఆహార ధరలు విపరీతముగా పెరిగిపోతున్నవి బస్తా 26 రూపాయల వరకు అమ్ముడవుతున్నది అప్పులు దొరకటలేదు ఇతర జీవితావసర వస్తువుల ధరలుకూడా విపరీతముగా పెరిగిపోతున్నవి చిల్లరగా కొనుక్కొనుటకు ధాన్యం లభ్యంకావటంలేదు ఈ పైన్యితిమాలంగా, వ్యవసాయ కార్మికులు అనేక దోపిడీపద్ధతులకు గురిచేయబడుతున్నారు కూలి, బట్టి పెంచవలసిన పద్ధతులు పునర్ధరించబడుతున్నవి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగటంలేదు

కేంద్ర ప్రభుత్వం, ఆహారధాన్యాలకు ధరలను నిర్ణయిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలే ధాన్యపు టోకువ్యాపారం చేయాలని కోరింది కాని మన రాష్ట్ర ప్రభుత్వం మిల్లు యజమానులతోను, భూస్వాములతోను మిలాఖతై పీడిత ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నది

ఈ చర్యను మహాసభ ఖండించుచున్నది పట్టణ ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కార్మికులుకలిసి యీ క్రింది కార్యక్రమంకొరకు పోరాడవలసిందిగా మహాసభ కోరుచున్నది

1 ఆహారధాన్యాలలో ప్రభుత్వమే టోకు వ్యాపారాన్ని నిర్వహించాలి

2 రూపాయకు పూడు శేర్ల బియ్యం, లేదా 5 శేర్ల జొన్నలను ప్రభుత్వం అమ్మించాలి

3 గ్రామ కేంద్రాలలో చౌకడిపోలు తెరిచి, వ్యవసాయ కార్మికులకు బియ్యం చౌకగా అమ్మాలి

4 వ్యవసాయ కార్మికులను, యిట్టి విచక్షణలేకుండా, ఆయా గ్రామ పరిధి సంఘాలలో చేర్చుకోవాలి

5. గృహనిర్మాణ బ్యాంకులద్వారా వ్యక్తిగతమీదపై వ్యవసాయ కార్మికులకు అప్పులు యివ్వాలి

భూసంస్కరణలు

భూసంస్కరణలపై చేసిన తీర్మానం యిలా వుంది

[illegible] భూమి దగ్గరాలని, [illegible] భూసంస్కరణలు అమలు జరపాలని మన ఆంధ్రప్రదేశ్‌లో అనేక ఆందోళనా పోరాటాలు జరిగాయి తెలంగాణాలో భూమికోసం పెద్ద పోరాటం జరిగింది భూమి కావాలనీ తమ తమ వ్యవసాయ కార్మికులోను, పేదరైతాంగంలోను పెరిగింది

సర్వతోముఖమైన జాతీయ విశాలానికి భూ సంస్కరణలు అత్యవసరమని అందరూ అంగీకరిస్తున్నారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూసంస్కరణల పరిమితి బిల్లును ఉభయ శాసనసభలలో ప్రవేశపెట్టి సెలక్టు కమిటీ పరిశీలనకు పంపింది ఈబిల్లులోని 5400 లం నికరాదాయం గరిష్ట పరిమితిగా నిర్ణయించబడింది ఫలసాయంలో సగం నికరాదాయంగా పరిగణించబడింది పశు గ్రాసం పేరుతో మూడవ వంతు అదనంగా వుంచుకొనుటకు అవకాశం కల్పించబడింది లోగడ జరిగిన విశాఖ మీటింగ్‌లో, పంపకాలు అనుభవించబడ్డాయి ఈ బిల్లు ప్రకారం వ్యవసాయ కార్మికులకు, రైతులకు పేదలకు భూమి ఏమాత్రం లభ్యంకాదు

ఈపరిస్థితులలో జాగీరుగూరు కాంగ్రెస్ భూకమతాలకు పరిమితిపెట్టగా మిగిలిన భూమిని గ్రామ పంచాయితీలకు యిచ్చి సర్వీస్ సంఘాలద్వారా సాగు చేయించాలని తీర్మానించింది ఆంధ్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు వలన ఏప్రాంతంలోనైనా పారపాటున ఏకాస్తయినా భూమి మిగిలితే అది ఈ తీర్మానంతో వ్యవసాయ కార్మికులకు దక్కకుండా పంచాయితీలకే స్వాధీనమవుతుంది అట్టి చర్యలకు యీ మహాసభ నిరసించుతూ బిల్లును క్రింది విధంగా సవరించాలని కోరుతోంది

1 5 గురు సభ్యులు కలిగిన కుటుంబానికి గల 8600 నికరాదాయం వచ్చే భూమిని గరిష్ట పరిమితిగా నిర్ణయించాలి

2 మిగులు భూమిని వ్యవసాయ కార్మికులకు పంచాలి పశుగ్రాసం పేరు ఏమాత్రం భూమిని వదలరాదు

3 వ్యవసాయ కుటుంబం మొదటి రకం నీటివసతులు కలిగిన భూములకు, నల్లరేగడి భూములకు ఫలసాయంలో నాల్గవ వంతుగాను, మిగిలిన భూములకు మూడవ వంతుగాను నిర్ణయించాలి

4. 1957 సెప్టెంబరు 20 తరువాత జరిగిన భూమి పంపకాలను, బినామీ మార్పిళ్ళను రద్దుచేయాలి

5. [illegible] ఆదాయాన్ని [illegible] భూసంస్కరణలు అమలు జరపకపోతే [illegible] గట్టిపడ్డవారు గత 3 సంవత్సరాలనుండి ధరలను, ఉత్పత్తిని దృష్టిలో వుంచుకోవాలి

ఈ సవరణలను ఆంధ్ర ప్రభుత్వం ఆమోదించేటట్లు చేయడంకోసం వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆందోళన చేయవలసిందిగా మహాసభ కోరుతోంది

బంజర్ల పంపకం

తర్వాత బంజరుభూముల పంపకంకై ఇంతో తీర్మానం చేశారు అది ఇలా వుంది

బంజరుభూముల పంపిణీకై ప్రభుత్వం జారీచేసిన 1406, 1407 నంబరుగల ఉత్తర్వులు లోపభూయిష్టంగా వున్నాయి వీటివల్ల హెచ్చు భాగం బంజరుభూమి పంపిణీకుండా మిగలాయింపబడుతోంది కనుక ఆ ఉత్తర్వులను క్రింది విధంగా సవరించాలి

1 సమిష్టి ఉపయోగంలో లేని భూములను, పోరంబోకులను నిషిద్ధ జాబితాలో చేర్చరాదు

2 పాతసాగుదార్లందరికీ 2½ ఎకరాల భూమానీ, 5 ఎకరాల మెట్ట కలిగివుండేటట్లు పట్టాలివ్వాలి

3 తెలంగాణా ప్రాంతంలోని సాగు భూమిలో గైరాన్‌గా వదిలే భూమి నూటికి 5 వంతులకు మించరాదు ఏ పూర్తిస్థాయైనా బంజరు పంపకానికి మిగులపోతే, ఆ అయిదు వంతుల గైరాన్ భూమిపైకూడా సాగుదార్లకు పట్టాలివ్వాలి

4 నిషిద్ధజాబితాలోని భూములో కూడా శిస్తాయి జమదార్లను తొలగించకుండా సాగుహక్కు కుంజూరు చేయాలి.

5 భూస్వాములు కిచ్చిన కౌలుకట్టు లేకి, ఆ భూముల్ని అక్కడి పేదలకు పంచాలి

6 రాజకీయ బాధితులు ప్రభుత్వ మరణులకు భిన్నంగా భూములను అమ్ముకొంటున్నందువల్ల ఇక మీదట వారికి బంజర్లు కుంజూరు చేయరాదు భూములమ్ముకున్న రాజకీయ బాధితులపై చర్య తీసుకోవాలి

కొల్లేరు బంజర్లు

కొల్లేటి బంజరు 49 వేల ఎకరాలనూ ప్రభుత్వంపంపిణీలోకి తీసుకురాకుండా భూస్వాములకే వందలాది ఎకరాలు కట్టబెట్టడం ఘోరం కనుక ప్రభుత్వం యీ క్రింది చర్యలు తీసుకోవాలి

1 భూస్వాముల కిచ్చిన కౌలుకట్టు రద్దుచేయాలి బూటకపు పాస్ పైటీలు చేసుకొని భూస్వాములే యీ భూములను అనుభవించకుండా తగు జాగ్రత్త వహించాలి

2. ఇంజనుదార్ల దోపిడీ నరికట్టేందుకై ఇంజన్లను ప్రభుత్వం పేద ప్రజలకు అప్పజెప్పాలి

3 పేదలు ఏర్పాటు చేసుకొన్న చేపల, ఇంజన్లను, కరపతి పాకల్యాలను ప్రభుత్వం కల్పించాలి,

4 ఈ భూములకు పట్టాలు యిచ్చేటప్పుడు ఏటా కరాలంలో పేదప్రజలకు కౌలుకివ్వాలి

నూతన కార్యవర్గం

ఈ క్రిందివారిని ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు

అధ్యక్షులు శ్రీ గుంటూరు బాపనయ్య

ఉపాధ్యక్షులు

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య

శ్రీ కాకాటి మోహనరావు

ప్రధాన కార్యదర్శి

శ్రీ తురుమెళ్ళ గోవిందయ్య

సహాయ కార్యదర్శులు

శ్రీ గంజి రామారావు

శ్రీ కె మూలగొండయ్య

కోశాధికారి

శ్రీ కె యస్ ఆర్ అంజనేయశాస్త్రి

కార్యనిర్వాహకవర్గ సభ్యులు

1 కంజి నాగేశ్వరరావు, ఎం యల్ ఎ, 2 భూపతి నారాయణమూర్తి, 3 ఇళ్ళ చంద్రన్న, (తూర్పు గోదావరి), 4 కొండ్రు సుబ్బారావు 5 యస్ ఆర్ చాట్లు, 6 డి. సామన్‌రాజు, (పశ్చిమ గోదావరి) 7 ఉప్పులేటి ప్రసాదరావు, (కృష్ణా) 8 దోనెపూడి, 9 గొరిక పూడి [illegible] సెఖ, (గుంటూరు) 10 [illegible] పేమయ్య, ఎం యల్. ఎ 11 [illegible] శాస్త్రి, (నెల్లూరు), 12 పూలకుంట సంజీవులు, ([illegible] పురం), 13 కె సుబ్బన్న, (కర్నూలు) 14 తమ్మలపల్లి గోవిందు, [illegible] అహ్మద్ రజబలి, (ఖమ్మం) [illegible] ఉప్పల మల్లూర్, ఎమ్ [illegible] 17 సుంకం అన్నాజీ ([illegible] 18 యం ఓంకారు, ([illegible] 19 కాయిని దేవయ్య, ([illegible] 20 శ్రీ సుంకు అప్పారావు [illegible] యల్, సి గార్లు ఎన్నుకోబడ్డారు

మరి 4 గురు సభ్యులను చేరుకొనుటకు నూతన కార్యవర్గానికి అధికార మివ్వబడింది

సభలు సమావేశాలు

నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం మే నెల 31 వ తేదీ ఉదయం 8 గంటలకు నెల్లూరులోని కార్యాలయంలో జరుగుతుంది

పాలకొల్లు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం పార్టీ ఆఫీసులో ఈ నెల 30 వ తేదీ సాయంత్రం 8 గంటలనుండి జరుగుతుంది

గుడివాడ తాలూకా [illegible] తేదీ ఉదయం 10 గంటలకు [illegible] వద్ద జరుగుతుంది [illegible] తేదీ ఉదయం 8 గం॥ నుండి [illegible] వరకు తాలూకా కమ్యూనిస్టు సమావేశం జరుగుతుంది

గజవెల్ తాలూకాలో 486 [illegible] లలో 288 మంది కమ్యూనిస్టు అభ్యర్థుల గెలుపు

ఆలేరు, మే 26

మెదక్ జిల్లా గజవెల్ తాలూకాలోని 76 పంచాయితీ ఎన్నికలలో ఇంతవరకు కమ్యూనిస్టుపార్టీ, అభ్యర్థులు, పార్టీచే బలపరచబడిన స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 284 స్థానాల్లో గెలవగా కాంగ్రెస్‌వారులు 127 స్థానాలలో మాత్రమే గెలిచారు ఈ పంచాయితీలలోగల మొత్తం స్థానాలు 486

ఈ దిగువ 27 గ్రామ పంచాయితీ బోర్డులలోను 178 స్థానాలుండగా 7 స్థానాలనుమాత్రమే కాంగ్రెసుపార్టీ గెలుచుకొన్నది ఐయ్యారం, సంగాటం, పరిచేట్, దిలాల్‌పూర్, ధర్మారెడ్డి పల్లి, కొడగండ్ల, అక్కారం, రాయారం, చిన్నక్రిష్ణాపురం, దాపలాపురం, ఇట్కాల, అలీరాజపేట, పీర్లపెల్లి, దామరకొండ పట్టిపల్లి, వెంకటాపురం, రామారం, తిరుమలాపూర్, గిర్మాపురం, మైసూరం, గౌరారం, తుంకి బొల్లారం, కీసాగర్, నర్సాపూర్, మాందాల, అలియాబాద్, వెంకటాయపల్లి

సిద్ధిపేటతాలూకాలో

మెదక్ జిల్లా సిద్ధిపేటతాలూకాలో ఈనెల 28 వ తేదీ వరకువిడుదల పంచాయితీలలో 150 స్థానాలకు ఎన్నికల ఫలితాలు ప్రకటించబడ్డాయి ఇందులో కమ్యూనిస్టు అభ్యర్థులు, పార్టీచే బలపరచిన అభ్యర్థులు 111 స్థానాలలో, గెలుపొందగా కాంగ్రెసు బలపరచిన అభ్యర్థులు 39 స్థానాలలో మాత్రమే గెలుపొందారు

అనంతసాగరం, తిప్పారం, భూపాలపురం, పెల్లటూరు, కడవరం మొదలైన చోట కాంగ్రెస్ అభ్యర్థులు ధరావతులను కోల్పోయారు

మంగోలు పంచాయితీ ఎన్నికలలో మొట్టమొదటిసారిగా కమ్యూనిస్టుపార్టీ తరఫున ఒక మహిళ ఎన్నికైంది ఆమె పేరు జహాన్నీసా బేగం

దేవరకొండతాలూకాలో

నల్లగొండజిల్లా దేవరకొండతాలూకా కొట్టాలగుట్ట, యిదంపల్లి, గ్రామ పంచాయితీ ఎన్నికలలో అన్నిస్థానాలకు కమ్యూనిస్టు అభ్యర్థులే అత్యధిక ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు

తిరగళ్ళపల్లి గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఆరు స్థానాలకుగాను ఐదు స్థానాలలో కమ్యూనిస్టు అభ్యర్థులు ఎన్నికైనారు ఒక కాంగ్రెసు అభ్యర్థి ధరావత్తు కోల్పోయారు నాలుగు నెలలక్రితం కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ కొట్టం రామచంద్రంగారు యీ గ్రామంలో హత్య గావింపబడ్డారు

ఫర్కాల తాలూకాలో

వరంగల్ జిల్లా పర్కాల తాలూకా నార్లపురం గ్రామ పంచాయితీ ఎన్నికలలో నలుగురు కమ్యూనిస్టులు, ఇద్దరు కాంగ్రెసు వారు గెలిచారు

కరీంపేట గ్రామ పంచాయితీ ఎన్నికలలో ముగ్గురుకమ్యూనిస్టులు, ఒక స్వతంత్ర కాంగ్రెస్, ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు రెండు స్థానాలలో కమ్యూనిస్టు అభ్యర్థులు రెండు, నాలుగు ఓట్ల లేడాతో మాత్రమే ఓడిపోయారు

విద్యుచ్ఛక్తికార్మికుల ఇక్కట్లు

రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, మే 26

విద్యుచ్ఛక్తి కార్మికులు తమ కష్టనిష్టూరాలను, ఎవరికివారుగాని, ఆయా బ్రాంచీలద్వారాగాని తమకు తెలియపరచాలని ఆంధ్ర ప్రదేశ్ విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ బి వెంకటేశ్వరరావుగారు (విజయవాడ) విజ్ఞప్తి చేస్తున్నారు

1958 ఆగస్టులో కార్మికులు ఇచ్చిన సమ్మెనోటీసును ఉపసంహరించుకోవలసిందని ప్రభుత్వం యిచ్చిన హామీలను, చేసిన వాగ్దానాలను నేటివరకు అమలుజరుపలేదు కావున కార్మికులందరూ లోగడవలెనే ఐక్యంగా కార్యాచరణకు దిగవలసి వుంది అవసరమైతే తిరిగి సమ్మెనోటీసు ఇవ్వడానికి సిద్ధపడవలసి వుందని శ్రీ వెంకటేశ్వరరావుగారు హెచ్చరిస్తున్నారు

ఆంధ్ర రత్నప్రెస్ వర్కర్ల సమ్మెనోటీసు

తెనాలి, మే 26

తెనాలిలో ఆంధ్రరత్నప్రెస్ యజమాని వర్కర్లకు ఇంక్రిమెంట్లు, కాజువల్, సిక్ లీవులు ఇస్తానని లేబర్ ఆఫీసరు ముందు అంగీకరించారు కాని ఇంతవరకు ఇవ్వలేదు

గత 8 సంవత్సరాలనుండి ధరలను, ఉత్పత్తిని దృష్టిలో వుంచుకోవాలి

ఈ సవరణలను ఆంధ్ర ప్రభుత్వం ఆమోదించేటట్లు చేయడంకోసం వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆందోళన చేపట్టవలసిందిగా మహాసభ కోరుతోంది

[illegible] జిల్లా పరిషత్ కార్యదర్శి [illegible]

నూతన కార్యవర్గం

ఈ క్రిందివారిని ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు

అధ్యక్షులు శ్రీ గుంటూరు బాపనయ్య

ఉపాధ్యక్షులు

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య

శ్రీ కాకాటి మోహనరావు

ప్రధాన కార్యదర్శి

శ్రీ తురుమెళ్ళ గోవిందయ్య

సహాయ కార్యదర్శులు

శ్రీ గంజి రామారావు

శ్రీ కె మూలగొండయ్య

కోశాధికారి

శ్రీ కె యస్ ఆర్ అంజనేయశాస్త్రి

కార్యనిర్వాహకవర్గ సభ్యులు

1 కంజి నాగేశ్వరరావు, ఎం యల్ ఎ, 2 భూపతి నారాయణమూర్తి, 3 ఇళ్ళ చంద్రన్న, (తూర్పు గోదావరి), 4 కొండ్రు సుబ్బారావు 5 యస్ ఆర్ చాట్లు, 6 డి. సామన్‌రాజు, (పశ్చిమ గోదావరి) 7 ఉప్పులేటి ప్రసాదరావు, (కృష్ణా) 8 దోనెపూడి, 9 గొరిక పూడి [illegible] సెఖ, (గుంటూరు) 10 [illegible] పేమయ్య, ఎం యల్. ఎ 11 [illegible] శాస్త్రి, (నెల్లూరు), 12 పూలకుంట సంజీవులు, ([illegible] పురం), 13 కె సుబ్బన్న, (కర్నూలు) 14 తమ్మలపల్లి గోవిందు, [illegible] అహ్మద్ రజబలి, (ఖమ్మం) [illegible] ఉప్పల మల్లూర్, ఎమ్ [illegible] 17 సుంకం అన్నాజీ ([illegible] 18 యం ఓంకారు, ([illegible] 19 కాయిని దేవయ్య, ([illegible] 20 శ్రీ సుంకు అప్పారావు [illegible] యల్, సి గార్లు ఎన్నుకోబడ్డారు

మరి 4 గురు సభ్యులను చేరుకొనుటకు నూతన కార్యవర్గానికి అధికార మివ్వబడింది

శ్రీ సుబ్బరాయ & నారాయణ కళాశాల, నరసరావుపేట

కాలేజి 1959 జూన్ 22వ తేదీన తిరిగి తెరువబడును ఈక్రింది కోర్సులకు విద్యార్థులు జూన్ 11 వ తేదీ నుండి చేర్చుకొనబడుదురు

1 ప్రీ యూనివర్సిటీ కోర్సు లాజిక్ ఎగ్రికల్చర్ డొమెస్టిక్ సైన్సు మినహా అన్ని గ్రూపులు తరగతులు

2 3 సంవత్సరముల డిగ్రీకోర్సులు బి యస్సు, బి ఎ బి కామ్

క్రొత్త క్లాసులు 7 జూలై నుండి ప్రారంభించబడును పూర్తి వివరములు దరఖాస్తుపారములకు ఒకరూపాయి మనియార్డరు ద్వారాగాని క్రాసు చేయని పోస్టలు ఆర్డరుద్వారాగాని చెల్లించవలెను

—ప్రిన్సిపాల్

కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

కేంద్ర విశ్వవిద్యాలయచే B E or B Sc (Engg) లకు సమానముగ రికగ్నైజు కావిన A M I E పరీక్షలకు అనుభవము గల్గిన విద్యార్హతలుగలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడును Inter 1st year of B Sc 3 year Degree Course (M P C తో) ప్యాసైనవారికి మూడు సంవత్సరములు, B A B Sc Maths or Physics తో పాసయిన వారికి 2 సంవత్సరముల కోర్సు, P U C (Maths Physical Science తో) ప్యాసయిన వారికి 4 సంవత్సరముల కోర్సు ప్రాక్టికల్ ట్రెయినింగు అప్రెంటిస్ షిప్పు ఏర్పాటుకలదు ప్రాస్పెక్టస్, అడ్మిషన్ ఫారములకు ఒక రూపాయి M O చేయండి

ప్రారంభం తి 16-6-59

తాతినేని సూర్యనారాయణరావు, C E A M I E (Ind) ప్రిన్సిపాలు

Staff Members of College of Engineering

1 Sri V A Chowdary B Sc (Engg) Edin M I E
2 G V Chalapathi Rao B Sc (Engg) A M I E (Ind)
3 Capt M G Raju M I E (Ind)
4 ,, B Hanumantha Rao B A B Sc (Engg) London A M I E (Ind)
5 T Suryanarayana Rao C E A M I E (Ind)
6 A Eswar B E
7 N L Narayana B E (Hons) A M I E (Ind)
A M A S C E (N Y) A M (Power Engineers Simla)
8 V S Ramachandra M Sc (S)
9 A V S Rao M Sc
10 Y M Sarma M A BEd
11 V S Narayana M A
12 ,, M Prasada Rao M A
13 M V Krishna Rao U S E

కొద్ది సన్‌లైట్ బాలా బట్టలను ఉతికింది

-అట్లు చేసినట్టిది దాని అదిక మరగ



సన్‌లైట్ బట్టు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును

అల్బేనియాకు చైనా రక్షణశాఖ మంత్రి

బెల్‌గ్రేడ్, మే 27

చైనా రక్షణశాఖమంత్రి మార్షల్ పెంగ్ టెహువాయ్ పెకింగ్‌నుండి రేపు అల్బేనియా వస్తున్నారని అల్బేనియా వార్తాసంస్థ 'అటా' నేడు ప్రకటించింది.

సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్, సోవియట్ రక్షణశాఖ మంత్రి మార్షల్ మాలినోవ్‌స్కీ, తూర్పు జర్మనీ ప్రధాని గ్రోటెవాల్ ఇ ప్రస్తుతం అల్బేనియాలో ఉన్నారు.

ఇప్పుడు చైనా రక్షణశాఖ మంత్రి కూడా అల్బేనియా వస్తున్నారన్న వార్త యుగోస్లావియా అధికారవర్గాల్లో కూడ ఊహలకు తావిచ్చింది. వారసి రాజ్యాల రక్షణ వ్యూహంలో అల్బేనియాకు ప్రముఖస్థానం లభించవచ్చునని కూడా వీరి ఊహల్లో ఒకటి.

అల్బేనియా - యుగోస్లావియా సరిహద్దు పరానికి క్రుశ్చేవ్

తిరానా, మే 27

తిరానాలో స్టాలిన్ జ్ఞాపకార్థం నిర్మించిన తరువాతి అల్బేనియా - యుగోస్లావియా సరిహద్దు పట్టణ పర్యటనకు వెళ్ళిన ఆల్బేనియా ప్రధాని మెహ్మెట్ షేహు తో క్రుశ్చేవ్ వున్నారు.

వార్తాసంస్థ తెలిపింది. పట్టణం పర్యటనలో సోవియట్ ప్రధాని ఉంది. ఈ పరిస్థితిలో అల్బేనియా, తిరిగిన యుగోస్లావియాకూ వెంటనే వుంది.

పాల్ మంత్రివర్గం పదవీ స్వీకారం

కాఠ్మండూ, మే 27

నేపాల్ కొయిరాలా ప్రధానిగా ఏర్పడిన నేపాల్ మంత్రివర్గం నేడు ప్రమాణస్వీకారం చేసింది. ఎన్నికల ద్వారా ఏర్పడిన మంత్రివర్గం ఇదే.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం జయప్రదమైన తరువాత ఏర్పడిన మంత్రివర్గం.

విజయవాడ మునిసిపాలిటీకి నోటీసు

[illegible] తెచ్చిన పనికి నీలు చేయకపోవడం 15-6-59 న జేసీ [illegible] కమిటీ [illegible] కోరబడుచున్నది [illegible] సాయంత్రం [illegible] ఆఫీసులో [illegible] ఏ కారణము చెప్పకుండా [illegible] కలదు చెందరు [illegible] తెచ్చిన ఖరీదు [illegible] చెల్లించి 18-6-59 [illegible] 6 గంటలకు హాజరు [illegible] చాట్యమెంటు [illegible] ఆఫీసులో [illegible] మూడవచ్చును [illegible] హైస్కూల్ [illegible] ఐదుగురు [illegible] ఇసుక [illegible] 10,500/- [illegible] 268/- [illegible] 268/- [illegible] ఖరీదు 2/-

[illegible] రావు, కమిషనర్, మునిసిపాలిటీ, 26-5-59

న్యూయార్క్‌లో గ్రోమికో

డల్లెస్ అంత్యక్రియల్లో పాల్గొనే నిమిత్తం

న్యూయార్క్, మే 27

సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో జెనీవానుండి విమానంలో నేడు న్యూయార్క్ చేరారు.

"డల్లెస్ అంత్యక్రియలలో సోవియట్ ప్రభుత్వ ప్రతినిధిగా నేను పాల్గొంటాను" అని గ్రోమికో విమానాశ్రయంలో విలేఖరులతో ప్రసంగిస్తూ అన్నారు.

"డల్లెస్‌ను నేను చాలకాలంగా ఎరుగుదును" ని ఆయన అన్నారు.

రేపే జెనీవాకు తిరిగి వెళ్ళిపోవాలని అనుకుంటున్నానని కూడా ఆయన అన్నారు.

అగ్రరాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశం గురించి విలేఖరులు అడిగిన ప్రశ్నలకాయన జవాబుచెప్పు నిరాకరించారు. "రాజకీయసమస్యల ప్రస్తుతి కేవలం ఇలాంటి సమయంలో సబబు కాదనుకొంటాను"ని ఆయన జవాబు చెప్పారు.

జెనీవా సమావేశంలో సంధి కుదిర్చిన తూర్పుజర్మనీకి అప్పగించేందుకు సోవియట్ లోగడపెట్టిన గడువు మే 27 న తేదీ ఈసారే కాబట్టి, సోవియట్ ప్రభుత్వం ఈసారే ఏదైనా చర్య తీసుకుంటుందా అని విలేఖరులు అడిగారు.

"ప్రస్తుతం ఈ విషయమై నేనేమీ చెప్పజాలను"ని గ్రోమికో అన్నారు.

నల్గురు విదేశాంగ మంత్రులతో యస్ భేటీ

వాషింగ్టన్, మే 27

జెనీవాలో అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొంటున్న నలుగురు మంత్రులతోనూ అమెరికా అధ్యక్షులు ఐసెన్‌హోవర్ రేపాక సమావేశం జరపదలుచుకున్నారని నేడు అధ్యక్ష కార్యాలయంనుండి ప్రకటన వెలువడింది.

జెనీవా సమావేశంలో పాల్గొంటున్న సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో, అమెరికా విదేశాంగ మంత్రి క్రిస్టియన్ హెర్టర్, బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్‌విన్ లాయిడ్, ఫ్రెంచి విదేశాంగ మంత్రి మారిస్ హెర్వీల్ల - వీరంతా డల్లెస్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకై జెనీవా నుండి వచ్చారు.

ఐసెన్‌హోవర్ రేపు మధ్యాహ్నం నీలికీ, డల్లెస్ అంత్యక్రియలలో పాల్గొనేందుకై ప్రత్యేకంగా వచ్చిన ఇతర విదేశీ ప్రముఖులతో ఒకవిందు చేస్తున్నారు.

నలుగురు విదేశాంగ మంత్రులతోనూ ఆయనవరుసగా మణులు ఆ దిందుకు ముందుగానే జరుగుతాయని తెలిసింది.

జెనీవా సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలే రేపటి ఈ సమావేశంలో కూడా ప్రస్తుతికి వస్తాయని ఐసెన్‌హోవర్ పత్రికా కార్యోద్యోగి ఒక విలేఖరి ప్రశ్నకు జవాబుచెబుతూ చెప్పారు. అంతకుమించి మరేమీ చెప్పనిరాకరించారు.

బసవపున్నయ్యగారి ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

వారు "దున్నేవానికే భూమి లభించే విధంగా భూసంస్కరణల చట్టాన్ని ఆంధ్ర ప్రభుత్వం మార్చాలి కనీస వేతనాల చట్టాన్ని రాష్ట్రీకరించటం అమలు జరపాలి పెరిగిపోతున్న ఆహార ధాన్యాల ధరలను అరికట్టి నోడిపోలుదారా వ్యవసాయ కార్మికులకు తిండిగింజలు పంపిణీ చేయాలి" అని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ బసవపున్నయ్య ప్రసంగం

ఆ తరువాత భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు ప్రసంగిస్తూ, ప్రతి సమస్య, విషయంలోనూ ప్రభుత్వంయొక్క వైఖరి కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగానూ, భూస్వామ్య, ధనికవర్గాల కనుగుణంగానూ ప్రవర్తిస్తోందన్నారు. ప్రజలకు చేసిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు గంగపాలుచేశాయన్నారు.

పన్నెండేండ్లుగా కాంగ్రెసు ప్రభుత్వాలు అమలుపర్చలేని కార్యక్రమాన్ని కేరళ కమ్యూనిస్టుప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో అమలు జరపి గర్వించనీ, పేదలకు పంజర్ల పంపిణీ, ఇళ్ళస్థలాల మంజూరు, కౌలు దార్ల రక్షణ, మధ్యతరగతి ఉద్యోగులు, గ్రామోద్యోగుల జీతాల హెచ్చింపు మొదలైనవి అందుకు తార్కాణమని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ప్రజల గణచుటకు నిర్మించిన పోలీసు యంత్రాంగాన్ని తొలిసారిగా ప్రజల కనుగుణ్యంగా మార్చడానికి యత్నించిన ఘనత కేరళ ప్రభుత్వానిదే నన్నారు.

కేరళలో ఉన్న జాదావు 10 కేంద్ర స్కూళ్ళలో మూడు కేంద్ర స్కూళ్ళు నాయర్, కేథలిక్, మొదలైన కుల, మతాధిపతుల చేతుల్లో ఉన్నాయనీ, ఉపాధ్యాయుల నియామకంలో ఈ పైరెటు స్కూళ్ళు మేనేజిమెంట్లు చేసే అన్యాయాలకూ, దోపిడీకి అంతులేదని అన్నారు.

"ఈ దోపిడీని అంతం చేయడానికి కేరళ ప్రభుత్వం విద్యాచట్టంలో ఒక నిబంధన పొందుపరచింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉపాధ్యాయుల నియామకం, ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించడం ఇందు కలవ సాధ్యమవుతుంది. ఈ నిబంధన అమలుజరిగితే ఈ స్వార్థపరుల ఆటలు సాగవు. మద్రాసు, ఆంధ్ర మొదలైనచోట్ల స్కూళ్ళ జాతీయ ప్రభుత్వాధీనం చేసుకుంటుంటే కేరళ ప్రభుత్వం అంతవరకూ వెళ్ళక, కేవలం ఉపాధ్యాయుల సౌకర్యాలకు రక్షణ మాత్రమే కల్పించింది యిది అన్యాయమనిగానీ, అక్రమమనిగానీ ఏ ఒక్కరూ చెప్పలేరు.

"అక్కడ భూసంస్కరణలబిల్లుకొద్ది రోజుల్లో చట్టం గాబోతున్నది. ఈ చట్టం అమలులో కనక తమ స్వార్థ ప్రయోజనాలు, పెత్తనం పోతాయని, భూస్వామ్య శక్తులు కలవరపడుతున్నాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాడ్యం రెచ్చగొట్టడానికి తయారవుతున్నాయి. కేరళలోని కాంగ్రెస్, ఎ ఎస్ పి, ముస్లిం లీగు మొదలైన రాజకీయ పక్షాలన్నీ ఈ అపవిత్ర యుద్ధంలో చేతులు కలుపుతున్నాయి" అని శ్రీ బసవపున్నయ్యగారన్నారు.

న్యూస్ప్రింట్ మూసివేత ఉద్యమంపై కాంగ్రెస్ అధ్యక్షవర్గం అవలంబించిన వైఖరిని విమర్శించుతూ ఆయన ఇంకా ఇలా ఉపన్యసించారు.

"ప్రధాని నెహ్రూ పదే పదే తమ ప్రసంగాలలో లక్ష్యంకంటె సాధనం చాలా ఉత్తమంగా, ఆదర్శవంతంగా ఉండాలంటారు. గాంధీజీ పద్ధతుండితీరాలనీ నేర్పుకొన్న ప్రవచనం ఇదేనని, ఇందులో తాము కొంతకాలం కిట్టుకున్నానని అంటారు. రాజ్యాంగచట్టరీత్యా, పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతిద్వారా కేరళలో కమ్యూనిస్టులు అధికారంలోకివచ్చారు. రాజ్యాంగానికిలోబడి తమ శక్తికొలది అభివృద్ధికరసంస్కరణలను అమలుజరుపుతున్నారు. ఈప్రభుత్వాన్ని పడగొట్టాలంటే అందుకు బాహాటంగా రాజ్యాంగ చట్టరీత్యా ఉన్న అవకాశం ద్వారా కాసవళిలో మెజారిటీ సంపాదించి ఆ పని చేయవచ్చు.

"మరి కేరళలో ప్రతిపక్షాలు అట్టి మార్గాన్ని అవలంబిస్తున్నాయా? ఉద్దేశ్యం లక్ష్యానికి ఉత్తమ సాధనం ఉండాలని ప్రధానినెహ్రూ దీని కే మంటారు? చట్టవిరుద్ధ మార్గాలద్వారా, దౌర్జన్య పద్ధతుల ద్వారా గత రెండున్నర సంవత్సరాలలో కేరళ ప్రతిపక్షాలు, అభివృద్ధి నిరోధక వర్గాలు ప్రభుత్వాన్ని పడగొట్టడానికి యత్నించుతూంటే, ఎందుకు మిన్నకుంటున్నారు?

"విద్యాచట్టం అమలు జరపబూనుకుంటే, అందుకు విరుద్ధంగా లేవదీస్తున్న స్కూళ్ళ మూసివేత ఉద్యమాన్ని ప్రధాని నెహ్రూ ఎందుకు ఖండించరు? కాంగ్రెసు వారు ఒక పంథాగా దీనిని బలపరచకూడదుగాని వ్యక్తులుగా పాల్గొనవచ్చునని ఆదేశించుతున్నారే! ఇది తాము చెబుతున్న సూత్రాలకు అనుగుణంగా ఉందా?" అని బసవపున్నయ్యగారు ప్రశ్నించారు.

ఇంకా ఇలా అన్నారు

"ఈనాడు దేశంలో ప్రజాతంత్రవాదులందరూ ఆలోచించవలసిన ముఖ్య సమస్యలు కొన్ని ఏర్పడ్డాయి.

"కేంద్రంలోనూ, కేరళ మినహా మిగిలిన రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉంది. కాంగ్రెస్ మినహా మిగిలిన ఏ అభ్యుదయ ప్రతిపక్షమూ అధికారంలో ఉండడానికి వీలులేదా?

"రాజ్యాంగ చట్టానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి రక్షణ వుందా? లేదా?

"ఈ ప్రశ్నలను కాంగ్రెస్‌లోను, తదితర రాజకీయ పక్షాలలోను వున్న వారందరూ ఆలోచించాలి. కేరళ ప్రభుత్వం మనుగడమీదనే భారత దేశంలో ప్రజాస్వామ్య భవిష్యత్తు ఆధారపడి ఉంది" అని శ్రీ బసవపున్నయ్యగారన్నారు.

తరువాత శ్రీ నండూరి ప్రసాదరావు గారు భూసంస్కరణల ఆవశ్యకతను వివరించారు.

శ్రీ కోనూరి పున్నయ్యభాగవతార్ గారు హరికథా కాలక్షేపం చేశారు.

కేరళ ప్రభుత్వంపై కాంగ్రెసు 'ఛార్జిషీట్'

వాయిదా వేయమని ఎ.ఐ.సి.సి. ఆదేశమా?

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, మే 27

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెసుపార్టీ ప్రారంభించనున్న ఆందోళనను కనీసం నెల రోజులపాటైనా వాయిదా వేయవలసిందిగా అఖిల భారత కాంగ్రెసు కమిటీ ఆదేశించినట్లు రూఢిగా తెలుస్తోంది.

కమ్యూనిస్టుప్రభుత్వం గత రెండేండ్లు పరిపాలనలో చేసిన 'నేరా లంటూ ఒక చార్జీషీటు తయారుచేసి ఆందోళన ప్రారంభించాలని కేరళ కాంగ్రెసు ఇటీవల నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే.

జాయరు, కాథలిక్కు మతతత్వవాదులు కేరళ విద్యాబిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనచేస్తున్న సమయంలో ఇట్టి కాంగ్రెసు ఆందోళనను ప్రారంభిస్తే మతపర శక్తులకు చేయూత యిస్తున్నట్లు అవవాదు వస్తుందనీ, అది రాకుండా తప్పించుకోవడానికై ఎ ఐ సి సి ఈ జాగ్రత్త తీసుకొన్నదనీ తెలుస్తోంది.

ఎ ఐ సి సి పంపించిన వైఖరిలోనే కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆర్ శంకర్, శ్రీ మన్నాత్ పద్మనాభన్ కలుసుకోవడానికై కోజికోడుకు హుటా హుటీగా బయలుదేరారని తెలుస్తోంది.

ఇందూలాల్ యాగ్నిక్‌పై కేసు

అహమ్మదాబాదు, మే 27

పోలీసులు అసంతృప్తి కలుగజేస్తూ వారిలో క్రమశిక్షణ లేకుండా చేసేందుకు ప్రయత్నించారని" మహా గుజరాత్ జనతా పరిషత్తు అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడూ అయిన శ్రీ ఇందూలాల్ యాగ్నిక్‌పై అహ్మదాబాద్ పోలీసులు కేసుపెట్టారు. జూన్ 16 న కోర్టులో హాజరుకావలసిందిగా శ్రీ యాగ్నిక్‌కు అహమ్మదాబాదు మేజస్ట్రేటు నేడు సమన్లు జారీ చేశారు.

అహమ్మదాబాదు నగరంలో గత మార్చి 1 న తేదీన శ్రీ యాగ్నిక్ ఒక బహిరంగ సభలో ఇచ్చిన ఉపన్యాసాన్ని ఆధారంగా చేసుకొని స్థానిక డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు ఈ కేసు పెట్టారు.

కొత్త పరిశ్రమలో విదేశీకంపెనీకి మెజారిటీ షేర్లు

బొంబాయి, మే 27

కాకారంపెనీవారు స్థాపించిన 'భారతపెట్టుబడిసంస్థ' భారతదేశంలో రంగులు తయారుచేయడానికై "కల్బర్టి హెన్లీస్ సెలిగ్రాఫ్స్ వర్క్స్ కంపెనీ"తో నేడొక ఒప్పందం కుదుర్చుకొంది.

ఈ పరిశ్రమ స్థాపనకై భారతప్రభుత్వం లైసెన్సు మంజూరుచేసినట్టు కాకా కంపెనీవారు నేడు ప్రకటించారు.

ఇందులో పై బ్రిటిష్ కంపెనీకి నూటికి 60 వాటాలు, కాకా కంపెనీకి 40 వాటాలు ఉంటాయి.

పాక్-రష్యాల వాణిజ్య ఒప్పందపరిశీలన

కరాచీ, మే 26

పాకిస్తాన్ ప్రభుత్వానికీ, సోవియట్ యూనియన్ ప్రభుత్వానికీ వస్తుమార్పిడి పద్ధతిపై వాణిజ్య ఒప్పందం కుదురుతుందని, పాకిస్తాన్ అధికారవర్గాల ద్వారా తెలుస్తోంది.

సోవియట్ యూనియన్ పద్దతుండి పాకిస్తాన్ 50 వేల టన్నుల పిట్టోటు దిగుమతి చేసుకుని, పాకిస్తాన్ సోవియట్‌కు సారనూ, పత్తినీ ఎగుమతి చేస్తుంది.

వచ్చేసెలలో రష్యా పీడ పిట్టోటుతో కరాచీ చేరుకుంటనీ, ఆ ఓడలో వారనూ, పత్తినీ తీసుకువెళ్తుందనీ వర్తకనీయవర్గాలద్వారా తెలుస్తుంది.

ఆంధ్ర విజ్ఞానశాస్త్ర చారిత్రక అకాడమీ

హైదరాబాద్, మే 27

శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, శాసన మండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు మొదలగువారు ఆంధ్ర విజ్ఞానశాస్త్ర, చారిత్రక అకాడమీని నేడిక్కడ ఏర్పాటుచేశారు. ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా, విశ్వవిద్యాలయాలలో చరిత్ర, విజ్ఞానశాస్త్ర అధ్యాపకులు కూడ ఇందులో సభ్యులుగా వున్నారు. శ్రీ మాడపాటి హనుమంతరావు ఈ సంస్థకు ఉపాధ్యక్షులుగా పనిచేస్తారు.

దక్షిణ ఆహార మండలం రద్దుకు కేంద్రం వైముఖ్యం

న్యూఢిల్లీ, మే 27

దక్షిణ ఆహార మండలాన్ని రద్దుచేయడం కాని, లేక దానినుండి మద్రాసు రాష్ట్రాన్ని వేరుచేయడం కాని ప్రస్తుత దశలో ఆచరణ సాధ్యంకాదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు తెలియజేస్తోంది.

ఆహారవిషయంలో భారతప్రాంతాలయిన కేరళ, మైసూరు రాష్ట్రాల అవసరాలు, వీటికి ఆహారధాన్యాలు పంపించడంలో కేంద్ర ప్రభుత్వానికుల స్తోమత, దక్షిణ ఆహారమండలంలోని వివిధ రాష్ట్రాలలోగల ధాన్యంధరలూ మొదలగు విషయాలన్నీ కేంద్ర ప్రభుత్వం సమగ్రంగా చర్చించిన అనంతరమే పై నిర్ణయం తీసుకొన్నది.

తమ రాష్ట్రంనుండి కేరళకు బియ్యం రవాణా అవుతున్నదనీ, అందుకుతగినట్లుగా తమకు ఆంధ్రనుండి బియ్యం సప్లయి కావడంలేదనీ, అందుకల్ల దక్షిణ ఆహార మండలాన్ని రద్దు చేయాలనీ మద్రాసు రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి సూచించింది.

ఈ మండలాన్ని రద్దుచేయకపోయిన పక్షంలో మద్రాసుకు ట్రిం నుండి ధాన్యాలిప్పించడం కేంద్రప్రభుత్వం అంతైనా విధిగా చేయాలని మద్రాసు ప్రభుత్వం కోరింది. ఇది కూడ సాధ్యం కాకపోతే తమకు లక్షటన్నులబియ్యం సప్లయి చేయాలని కోరింది.

'పి. డబ్ల్యు. డి.' కార్మికులసమ్మెను పరిష్కరించాలి'

కార్మిక, రైతు నాయకుల సంయుక్త ప్రకటన

విజయవాడ, మే 26

ధవళేశ్వరం, సీతానగరం, పి డబ్ల్యు డి వర్క్‌షాపు కార్మికులసమ్మెను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణాజిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పెల్లంకి విశ్వేశ్వరరావు (ఎం ఎల్ ఏ), ప్రదేశ్ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కోళ్ళభట్ల సత్యనారాయణగార్లు సంయుక్త ప్రకటన చేశారు.

పవర్‌కెనాల్ పరిష్కరించకపోతే కృష్ణ, గోదావరి నదుల ఆనకట్టల తూములు మరమ్మతులు, లాకులు, బట్టలు మరమ్మతులకు అంతరాయం కలుగుతుందని, పరిశ్రమలు మొదలైనవి మూతపడక తప్పదనీ, రైతాంగానికి పెద్ద నష్టం కలుగడమే కాకుండా, ఆహారోత్పత్తి దెబ్బతింటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అన్ని రూపాయల అదనపు కరవు భత్యం వస్తేనా కార్మికుల కోర్కెలను 1958 ఆగస్టు నుండి అమలు జరుపుతామని మంత్రులు చేసిన వాగ్దానాలు ఇంతవరకు అమలు జరగక పోవడం శోచనీయమనీ, ప్రభుత్వనిర్లక్ష్యమే ఈ సమ్మెకు ప్రధాన కారణమనీ అన్నారు.

ఈ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే రాష్ట్రంలోని కార్మిక సంఘాలు, రైతాంగం, తదితర ప్రజానీకం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీశైలక్షేత్ర అభివృద్ధికి చర్యలు

హైదరాబాద్, మే 27

సుప్రసిద్ధ యాత్రాస్థలమైన శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేయడానికై ప్రభుత్వం భక్తిపరులు కోట్లమంది ఖర్చు పెట్టినట్లు ఒక ప్రభుత్వాధికారి నేడు వెల్లడించారు.

కందకరులుకల ఒక పెద్ద సత్రం నిర్మిస్తున్నారు. కొండపైన దేవాలయం వారు కోనేరునిర్మించారు. యాత్రికులకు ఇతర సౌకర్యాలుకూడ ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకొంటున్నట్లు అధికారి తెలియజేశారు.

కేరళ విద్యాలయాల ఆవరణలో పోలీసు దళం

ఉపసంహరించుకోవాలని యూనివర్సిటీ కార్యవర్గ సమితి ఏకగ్రీవ తీర్మానం

త్రివేండ్రం, మే 27

యూనివర్సిటీ ఆవరణలో వున్న పోలీసుదళాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని స్థానిక అధికారులను కోరడానికి కాళీకాలేజీ విశ్వవిద్యాలయ కార్యవర్గసమితి నిన్న ఇక్కడ ఏకగ్రీవంగా తీర్మానించింది. విద్యాకేంద్రంలో పోలీసుదళం వుండడం ఏమాత్రం సంతోషకరమైన విషయం కాదని వారు తీర్మానంలో పేర్కొన్నారు.

ఇక్కడ మూడు రోజులుగా జరుగుతున్న విశ్వవిద్యాలయ కార్యవర్గసమితి సమావేశం నేటితో ముగిసింది.

వైస్ ఛాన్సలర్ శ్రీ వి యస్ రూపా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి శ్రీ యస్ పతంజలిశాస్త్రి, హెచ్ యస్ కుంజ్రా, ప్రొఫెసర్ ఎ ఆర్ వాడియా హాజరయ్యారు.

కార్యవర్గ సమితి మరల జూలై 17 న తేదీన కాళీలో సమావేశమవుతుంది.

త్వరలో విడుదల

వైజాగ్	- సరస్వతి పిక్చర్ ప్యాలెస్
గుంటూరు	- సరస్వతి పిక్చర్ ప్యాలెస్
విజయవాడ	- సరస్వతి
హైదరాబాదు	- అశోక్
సికింద్రాబాదు	- మనోహర్

PRASADS

ఆంధ్రలో విజయవారి విడుదల

హీరా - మోతీ

(HEERA MOTI)

అను జోడెద్దుల కథ

నిరూపారాయ్, బలరాజ్ సహానీ

మహాబోటీ అనంతకుమార్ బేబీనాజ్

సంగీతం రోషన్ ★ దర్శకత్వం ప్రదీప్ దేశాయ్



గొప్ప ప్రారంభం!

విజయవాడ-శేషమహల్లో

29-5-59 నుండి

మ్యాటినీతో

(రోజూ మూడు ఆటలు)

షరారత్

కిషోర్ కుమార్, మీనాకుమారి

మ్యూజిక్ శంకర్ & జైకిషన్

Distributors

M/s Rambhai Patel & Sons

Vijayawada 2

ముద్రణాకర్తలు: [illegible] (అధ్యక్షులు) కార్యదర్శి [illegible], [illegible] విశాలాంధ్ర పత్రిక సమితి తరుపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, కార్యదర్శి [illegible], [illegible] అండ్ ప్రింటర్స్, విజయవాడ.